స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు ఎన్ నర్సోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 262 • * హైదరాబాద్ బుధవారం 10-10-62 * * 4 పేజీలు 7 నయాపైసలు

10/642

దక్షిణాఫ్రికా, పోర్చుగల్ అపళ్లు ఉగాండా వ్యతిరేకత

కంపాలా, అక్టో 9: వేరే స్వాతంత్ర్యాన్ని పొందిన ఉగాండా ప్రభుత్వం దక్షిణాఫ్రికాను గుర్తించబోదనీ లేదా కేంద్ర ఆఫ్రికా ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కూడా పరిగణించబోదనీ ప్రధాని మిల్టన్ ఎబోటే ప్రకటించాడు- గత రాత్రి ఉగాండా స్వాతంత్ర్యోత్సవాల్లో పాల్గొడానికి పోర్చుగల్‌ను ఆహ్వానించినందున ఉగాండా ప్రభుత్వం పీపుల్స్ కాంగ్రెసుకు చెందిన కొందరు పోర్చుగీసు పతాకాన్ని చించిపారవేశారు- పోర్చుగల్ వలసరాజ్యవిధానాన్ని తాము సహించజాలమని ఉగాండా పీపుల్స్ కాంగ్రెసు ప్రతినిధి ఒకరు ప్రకటించారు-

స్త్రీ పురుషులకు శుభవార్త

మీరు సాధ్యపడని రక్తహీన వ్యాధులచే బాధపడుట అనవసరము. డా॥ రాజా గారితో సంప్రదించి సంతృప్తి ఆరోగ్యం పొందండి. అన్ని రకాల సాధ్యపడని వ్యాధులను డా॥ రాజా శ్రద్ధతో పరిశీలించగలరు. లుకేరియా పిచ్చి నయం చేయగలరు. కుటుంబ నియంత్రణ, మరి నపుంసకత్వానికి ప్రత్యేక గ్యారంటీ.

వేళలు :— ఉ॥ గం॥ 8 నుండి 1, — సా॥ 4 నుండి 9-30

రాజా మెడికల్ హాల్

పై. యం పి. ఎ. బస్ స్టాండు యెదుట, హైద్రాబాద్.

కుటుంబానికొక రైతైనా పారిశ్రామిక వేత్త

కేంద్రమంత్రి శ్రీమనుభాయిషా అభ్యర్థన

సురేంద్రనగర్, అక్టో 9

దేశ పారిశ్రామికీకరణమే ప్రధానమైన భారతదేశములో యీవాడు ప్రతికుటుంబమునుండి ఒకరు పరిశ్రమల కొరకు విని యోగపడవలసిన తరుణ మానన్నమైందని కేంద్ర మంత్రి శ్రీ మనూభాయిషా నిన్న ఇక్కడ అన్నారు.

ప్రయివేటు రంగంలో ఇండియా, జపాన్ దేశాల సహకారంతో ఏర్పాటైన టింటాన్ క్లినికల్ థర్మామీటర్ ఫ్యాక్టరీకి నిన్న వాయవ ప్రారంభోత్సవం జరిపారు.

వ్యాపార సంస్థ నిర్వహణ కన్న పరిశ్రమ నిర్వహణ కష్టమే. స్వప్రయోజనం, దేశ ప్రయోజనము రెండూ జరిగి పరిశ్రమలను ఎక్కువగా ప్రారంభించాలని శ్రీ షా ఉద్బోధించారు.

ఘంటసాలలో ఉన్న రాష్ట్ర విత్తనాల క్షేత్రాన్ని 7 వ తేదీన రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ బల రామరెడ్డి సందర్శించి జిల్లా అధికారులతో ముచ్చటించారు.

మన ప్రభుత్వం కార్మిక ప్రభుత్వమే

అధికోత్పత్తికి కార్మికుల్లో క్రమశిక్షణతత్వం అత్యవసరమని మంత్రి శ్రీ గురుమూర్తి

కరీంనగర్, అక్టో 9

దేశార్థిక పుష్టికి కార్మికులు వెన్నెముకవంటివారు. కార్మిక ప్రయోజనాలకు విరుద్ధముగా ప్రభుత్వము ఏమీచేయదు. కార్మిక సంక్షేమ లక్ష్యముతో కృషిచేస్తున్న మన ప్రభుత్వము కార్మిక ప్రభుత్వమనే అనుకోవచ్చునని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి రామగుండములో ఐ.ఎన్.టి.యు.సి, కార్మికుల సమావేశములో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

దేశానికి కార్మికశక్తి పుష్టికరమైనది కాగా కార్మికులు తమ ప్రయోజనాలు సాధించుకోవాలన్నా, లేక గరిష్ట ఉత్పత్తిస్థాయిని అందుకొని దేశ ప్రయోజనాలు సాధించాలన్నా క్రమశిక్షణతత్వం పెంపొందించుకోడం అవసరమని శ్రీ గురుమూర్తి అన్నారు.

ఈనెల 8వ తేదీన రామగుండంలో జరిగిన యీ సభకు రాష్ట్ర ఐ-ఎన్.టి-యు-సి- అధ్యక్షుడు శ్రీ జి- వంశీధర రెడ్డి అధ్యక్షత వహించారు- ఉపాధ్యక్షుడు శ్రీ కులశేఖర్, ప్రధాన కార్యదర్శి అమీరుద్దీన్, అగాఖాన్, శ్రీ బి. రాజారావులు కూడా ప్రసంగించారు.

రామగుండంలో వెయ్యిమంది కార్మికులున్నారు. 800 ఇళ్ళుమాత్రమే కట్టించి ఇవ్వబడ్డాయి. మిగిలిన వారికికూడా ఇళ్ళుకట్టించాలి, లేదా ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వబడాలని మెమోరాండంలో తెలుపబడింది- రెండేళ్ళక్రితం తొలగింపబడిన ముగ్గురిని పనిలోకి తీసుకోవాలని కూడా అభ్యర్థించబడింది- స్థానిక పాఠశాలను హైస్కూలుగా చేయాలని ఆనుపత్రిని కూడా విస్తరించాలనీ మెమోరాండంలో కోరారు- కొందరు హరిజన మహిళలుకూడా మంత్రిని కలిసి వారి కష్టనిష్ఠురాలు తెలుపుకొన్నారు.

నింగరేణి కాలరీల డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వి-ఎల్-కర్వాండే మంత్రికి స్వాగతమిచ్చి ఆనుపత్రిని, కొన్నగనులను చూపించారు- మొత్తం 7 గనుల్లోను ఇప్పుడు మూడింటినుండే రోజుకు 600 టన్నుల బొగ్గు తీస్తున్నారు- ప్రస్తుతంసాగుతున్న విస్తరణ కార్యక్రమం పూర్తయితే రోజుకు 7 వేల టన్నుల బొగ్గు తీయబడి మూడో ప్రణాళికాంతానికి 2 మిలియను టన్నుల బొగ్గుఉత్పత్తి లక్ష్యం అందుకోగలమని శ్రీ కర్వాండే వివరించారు.

పోషించలేనివారు కనడం పాపం

దేశంలో తిండి, జనాభాల నిష్పత్తి దృష్ట్యా కుటుంబనియంత్రణ అవసరమని డా॥ సుశీలానయ్యర్ వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 9

ఏటా మూడు శాతం కన్న కొంచెం తక్కువగా అధికాహారోత్పత్తి సాధిస్తున్న మనదేశంలో 2 శాతంకన్న కొంచెం ఎక్కువగా అధిక జనాభా ఉత్పత్తి జరుగుతున్న పరిస్థితుల్లో ప్రతి తల్లి, ప్రతితండ్రి తమ పోషకశక్తికి మించి సంతానాన్ని కనడం పాపంగా గుర్తించాలని కేంద్రారోగ్య మంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ నేడు అన్నారు.

నేడామె కుటుంబ సంక్షేమ కార్యకర్తల శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవము జరిపారు. కుటుంబ నియంత్రణావశ్యకతా ప్రచారం పల్లెపల్లెకూ వ్యాపించాలని డా॥ సుశీలా నయ్యర్ కోరారు. ఈ కుటుంబ సంక్షేమ కార్యకర్తల శిక్షణ కేంద్రం ప్రభుత్వ ధన సహాయంతో రాష్ట్రకుటుంబ నియంత్రణసంస్థ ఆధ్వర్యాన నిర్వహించబడుతుంది. ఇందులో ఆరేడువేలకు శిక్షణ ఇస్తారు, ఒక బట్టు పురుషులకు, తర్వాత బట్టు స్త్రీలకు శిక్షణ గరపబడుతుంది. ఒక్కొక్క బట్టులో 50 మంది వరకూ ఉంటారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి యీసమావేశానికి అధ్యక్షత వహించారు. దేశం ఇప్పటివలె అధిక జనాభాతో పిక్కటిల్లిపోతుంటే ప్రణాళికలన్నీ వ్యర్థంకాగలవని హెచ్చరించారు. ముఖ్యంగా కుటుంబ నియంత్రణ ప్రచారం గ్రామాల్లో జరుగవలసి ఉన్నందున గ్రామాలకు వెళ్ళి అక్కడివారితో మాట్లాడి వారికి విశ్వాసం కల్పించ గలిగేట్లు కాస్త పెద్దవారికికూడా యీ కేంద్రములో శిక్షణఇవ్వడం అవసరమని శ్రీసంజీవ రెడ్డి సూచించారు.

రాష్ట్రారోగ్యమంత్రి శ్రీవరాను ప్రసాద్ ప్రసంగిస్తూ తల్లులు, శిశువుల ఆరోగ్యం దృష్ట్యా కూడా కుటుంబ నియంత్రణ అవసరమన్నారు.

రాష్ట్ర కుటుంబ నియంత్రణ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతా గుప్త స్వాగతం చెప్పారు. గౌరవ కార్యదర్శిని శ్రీమతి సులోచనా పరోత్తమరెడ్డి ధన్యవాదాలర్పించారు.

డా॥ సుశీలానయ్యర్ ఈ సాయంత్రం ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌హాల్లో జరిగినజనరల్ ప్రాక్టీషనర్ల కాలేజి సైన్సెస్ అకాడమీ సమావేశములోకూడా ప్రసంగిస్తూ వ్యాధి నిర్మూలన, ఆరోగ్యప్రదానం ద్వారా దేశంలో ఆరోగ్య పథకాల అమలుకు జనరల్ ప్రాక్టీషనర్లు వెన్నెముక వలె పని చేసి ప్రధాన పాత్ర నిర్వహించాలని మళూచి, మలేరియా, క్షయ మున్నగువ్యాధుల నిర్మూలనకై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు తోడ్పాటు నీయాలని కోరారు. ఈ సమావేశానికి కర్నల్ బాఘేల్ అధ్యక్షత వహించారు-

క్రియారూపంగా గురజాడకుశ్రద్ధాంజలి

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య అభ్యర్థన

హైద్రాబాద్, అక్టో 9

గురజాడఅప్పారావు ప్రవేశపెట్టిన ప్రజల భాషను ప్రభుత్వం కూడా అమలు జరుపడము ద్వారా వారి మాత్రమే కాక క్రియారూపంగా గురజాడకు శ్రద్ధాంజలి సమర్పించడము సమంజసమని నిన్న గురజాడశతజయంత్యుత్సవాల సందర్భంగా నవ్యసాహితి సమితి యేర్పాటుచేసిన గోష్ఠిలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు. గురజాడ వ్రాసిన భాష ఎలా సజీవమైనదో ఆయనతరించినకళ్యాశుల్కం పాత్రలు కూడా సజీవమయినవి, చిరకాలం ఉండగలవీనని ఆయన పేర్కొన్నారు.

గురజాడ శతజయంత్యుత్సవాల సంఘంకార్యదర్శి శ్రీ బోయిభీమన్న ప్రసంగిస్తూ కాళిదాసు పేరు స్మరణకు రాగానే శాకుంతలం జ్ఞాపకమచ్చినట్లు గురజాడ పేరుతో కన్యాశుల్కంనాటకం చిరస్థాయిఅయిపోతుందనీ ఆనాటకానికంత శక్తి ఉన్నదనీ అన్నారు. నవ్య సాహితి సమితి అధ్యక్షుడు శ్రీ పోతుకూచి సాంబశివరావు, శ్రీమతి దూళ్ళ శారదాదేవి కూడా ప్రసంగించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గిడుగు సీతాపతి గురజాడ వ్యక్తిగత ప్రతిభ, సమాజంమీద ఆయన రచనలప్రభావం, ఆయనలక్ష్యశుద్ధికి రెండిన దక్షతలను ఆలస్యంగా గుర్తించడం జరిగిందన్న అభిప్రాయం వెల్లడించారు.

తరువాత నవ్యసాహితీ సమితి జాటకళాఖావాన నాట్యాచార్య శ్రీ భాగవతుల రామకోటయ్య దర్శకత్వాన "లవణరాజకల" నృత్యనాటకాన్ని ప్రశంసనీయముగా ప్రదర్శించారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఈ నృత్యనాటకములో పాల్గొన్నవారికి నేపథ్య గాయనీ గాయకులకు సాంకేతిక నిపుణులకు అభినందన పత్రములు అందజేస్తూ ప్రధాన భూమికలు నిర్వహించిన రమాకుమారి, అరుణలనైపుణ్యాన్ని వాట్యాచార్యుని శిక్షణను ప్రశంసించారు. (మా.వి.)

ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయట

న్యూఢిల్లీ, అక్టో 9

ఆహార ధాన్యాల ధరలు ఇటీవలి వారాల్లో తగ్గుముఖంపట్టినట్లు తెలుస్తున్నది. మొత్తంమీద ధరలు ఇకపై తగ్గిపోతూనే ఉంటాయని గట్టిగా చెప్పకపోయినా ఇటీవలి ధరల పోకడలు ఆశాజనకంగానే ఉన్నట్లు విషయజ్ఞుల ద్వారా తెలుస్తున్నది.

వారంవారీ ధరల సూచికలను పోల్చిచూస్తే బియ్యంధరలు సెప్టెంబరు 8వ తేదీతో అంతమైన వారములో 115.8నుంచి సెప్టెంబరు మాసాంతంలో 114.5కి అంటే 1.3 పాయింట్లు తగ్గిపోయినట్లుగా కనపడుతోంది. ఆసేళ రాష్ట్రాలలో బియ్యపు ధరలు తగ్గుముఖం పట్టాయి.

గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పటి బియ్యపుధరలు తూర్పురాష్ట్రాలయిన పశ్చిమ బెంగాలు, బీహారు, ఒరిస్సా, అస్సాంలలో తప్పితే మిగతా అన్నిచోట్ల తక్కువగానే ఉన్నాయి. పై చెప్పిన రాష్ట్రాలలో 1961-62లో మామూలుగా వరి సాగుచేసేభూమిని జనము సాగుకు అధికంగా మళ్లించడము వల్ల దాదాపు 3లక్షల టన్నుల బియ్యపు ఉత్పత్తి పరిపంటతగ్గిపోయింది.

బీహారు, మహారాష్ట్ర, పంజాబులలో కొద్ది స్థలాలలో తప్పితే తక్కిన ప్రాంతాలలో గోధుమ ధరలుకూడా తగ్గుముఖం పట్టాయి- గోధుమ ధరల సూచిక ఆగస్టు చివరివారంలో 92.7 నుంచి సెప్టెంబర్ చివరిలో 90.1కి తగ్గిపోయింది.

ఇతర తృణధాన్యాల ధరలు కూడా మొత్తంమీద తగ్గిపోతున్నట్లు కనిపిస్తుంది- 1961-62లో కాయధాన్యాల ఉత్పత్తి అంతకుముందు సంవత్సరంలో కంటె 9.7 లక్షల టన్నులు తగ్గినా, వాటి ధరలలో కూడా తగ్గుదల కనిపిస్తోంది- ఆగస్టు రెండోవారములో వీటి ధరల సూచిక 114 కాగా సెప్టెంబరు మూడవ వారంలో అది 110.7కి పడిపోయింది-

మొత్తంమీద ఆహార పదార్థాలు అన్నిటిధరలు- తృణధాన్యాలు, కాయధాన్యాలు, నేవలు, గుడ్లు, పాలు, పళ్లు వగయిరా- కలిపిచూస్తే టోకున కూడా కొంత మెరుగుదల కనిపిస్తోంది- వీటి సూచిక ఆగస్టులో 181.6 అయితే సెప్టెంబరు మూడవ వారంలో అది 129.9కి తగ్గిపోయింది-

2 టన్నుల బరువున్న తిమింగిలం

బొంబాయి, అక్టో 9

స్థానిక జాలరులు 2 టన్నుల బరువున్న ఒక తిమింగిలాన్ని చంపితేగా దానిని ఒడ్డుకు చేర్చడానికి క్రేన్ ఉపయోగించాల్సి వచ్చింది. ఈ తిమింగిలం పొడవు 17 అడుగులుంది. దీని కాలేయం నుండి తయారు చేయగల మానె 40-50గాలన్లు (షార్క్‌లివర్ ఆయిల్)తీయగలదట. దీన్ని వేలం వేయగా జాలరులకు రు.400 లభించింది.

చట్టబద్ధమైన రాష్ట్ర అధికారాలు

ప్రణాళికా సంఘంవల్ల నిరుపయోగమౌతున్నాయని ప్రొ॥ రంగా ఆరోపణ

ఏలూరు, అక్టో 9

రాష్ట్ర ప్రభుత్వాల చట్టబద్ధమైన అధికారాలను ప్రణాళికా సంఘం ఆనధికారంగా మృగ్యంచేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధినేతలపై ప్రభుత్వంగా వ్యవహరిస్తున్నందునే దేశంలో యిక్కట్లకు గురగుచున్నదని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ప్రొ॥ యన్. జి. రంగా యం. పి. ఆరోపించాడు-

గత వారాంతమున పెద్దపాడు గ్రామంలో ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రణాళికా సంఘానికి చట్టబద్ధ అధికారం లేకపోయినా ప్రధాని శ్రీ నెహ్రూ వ్యక్తిగత పలుకుబడివల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రభుత్వంగా అధికారం చలాయిస్తున్నదని అన్నారు.

ప్రణాళికా సంఘం నామమాత్రపు అధ్యక్షుడుగా శ్రీ నెహ్రూయున్నా దాని చర్యల నడుపులో యుంచుటకు ఆయనకు సమయంగాని, యోగ్యతగాని లేదని శ్రీ రంగా చెప్పారు. శ్రీ నెహ్రూ భౌతికంగా ఆరోగ్యవంతులే అయినా ఆయనకు పరిమితమైన వ్యతిరేకం లేకున్నందున, వయస్సు మళ్ళినందున పరిపాలనా స్థోమత తగ్గిందని ఆయన అన్నారు. రెండు దశాబ్దాలు ఆయన అధికారంలో నుండుట యోగ్యత తగ్గుటకు నిదర్శనమని ఆయన అన్నారు. రాష్ట్రాలు యిప్పుడు ప్రణాళికా సంఘం కిలుబొమ్మలు అని ప్రజలపై [illegible]

ఉగాండాను గూర్చి కొన్ని విశేషాలు

కాంపాలా, అక్టో 9

క్రొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన ఉగాండా భూభాగంపై మూడు సంవత్సరాల క్రితం శ్వేత జాతీయుడు కాలు పెట్టాడు. విక్టోరియా సరస్సుకు ఉత్తరంలోగల రాజ్యమైశాల్యం 248 చదరపు కిలోమీటర్లు జనాభా 70 లక్షలు. ఇక్కడ ప్రత్తి, కాఫీ విస్తారంగా పండుతుంది. రాగిగనులు ఉన్నాయి. ఉగాండా తొలి బడ్జెట్ ప్రజాళికకు బ్రిటన్ 14 మి[illegible] పౌండ్ల ఆర్థిక సహాయం [illegible]

కేరళ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

చర్చకు అనుమతిని గురించి నేడే నిర్ణయం

త్రివేండ్రం, అక్టో 9

కేరళప్రభుత్వముపై కమ్యూనిస్టు పార్టీ శాసనసభ ఉపసభాపతి శ్రీ వి. అచ్యుతమీనన్ తెచ్చిన అవిశ్వాస తీర్మానం చర్చకు అనుమతివ్వబడవలసినదీ లేనిదీ రేపు నిర్ణయించబడుతుంది.

అవిశ్వాస తీర్మానం చర్చకు తీసుకోవాలంటే 20 మందికి తక్కువ కాకుండా మద్దతునివ్వాలి. కేరళ అసెంబ్లీలో ప్రస్తుతము పార్టీల బలాబలాలు ఇలా వున్నాయి:

మొత్తంసీట్లు 127. ఖాళీగా ఉన్న స్థానాలు 8. కాంగ్రెసు 61 (స్పీకరు కాక), కమ్యూనిస్టులు 29, పి ఎస్.పి 14, ముస్లింలీగ్ 11, ఆర్.ఎస్.పి 1. స్వతంత్రులు 7.

నేటిరాత్రి పి. ఎస్. పి. శాసనసభా పార్టీ సమావేశమై అవిశ్వాస తీర్మానాన్ని బలపరచరాదని నిర్ణయించుకున్నది.

నేపాకు మలబార్ స్పెషల్ పోలీసు దళాలు

కాలికట్, అక్టో 9

మలబార్ స్పెషల్ పోలీస్‌దళాలు అరింటిని, మరో హెడ్‌క్వార్టర్స్ దళాన్ని రేపు ఉదయము కైలులో యిక్కడినుండి నేపాలో సరిహద్దు రక్షణ కార్యకలాపాల్లో పాల్గొనేందుకు పంపుతున్నారు. రేపు నేపాకు బయలుదేరుతున్న యీ మలబార్ స్పెషల్ పోలీస్ దళాల్లో మొత్తము వెయ్యిమంది ఉన్నారు. వీరికి కమాండంట్ శ్రీ కె. శ్రీనివాసరావు నాయకత్వం వహిస్తారు.

నేటి సాయంత్రం వీరికి కేరళ ఐ. జి. పి. శ్రీ వి. పి. నాయర్ వీడ్కోలునిస్తూ ప్రసంగించారు.

కేరళ హోంమంత్రి శ్రీ పి. టి. భాస్కో మలబార్ స్పెషల్ పోలీసు దళాలకు తమ శుభాకాంక్షలు అందజేస్తూ సందేశం పంపారు.

సమాజవాది యువజన సభ

నూతన కార్యవర్గం ఎన్నిక

హైద్రాబాదు, అక్టో 9

సమాజవాది యువజనసభ పేరు నేడు మహిళా ప్రతినిధులు తెచ్చిన ఆక్షేపణ ఆధారముగా మూడింట రెండువంతుల ప్రతినిధుల ఆమోదముతో సమాజవాది యువజనసభఅని మార్చబడింది. పిమ్మట సమాజవాది యువజనసభ నూతన కార్యవర్గానికి యీ దిగువవారు ఎన్నికైనారు:

శ్రీ లల్లీ మోహనసింగం (అధ్యక్షుడు), కుమారి సరస్వతి (బెంగాల్) కురుమెలచౌదరి (ఆంధ్ర), జనార్దన పాటిల్ (బొంబాయి). మహేశ్వరప్ప (కర్నాటక), రమాశంకరగుప్త (యు. పి). సత్యేంద్రకుమార్ రాయ్ (యు. పి), కె. వర్గీస్ (కేరళ). సుశీల్ ముఖర్జీ (బెంగాల్), కుమారి ముదిరాజ సరోజ (ఆంధ్ర), మజహర్ సోహిల్, లక్ష్మీనారాయణశుక్ల (మధ్యప్రదేశ్), ఎస్. కె వాయ్ (యు. పి)

నవంబరులో రాష్ట్రాలప్రధాన కార్యదర్శుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 9

అఖిలభారతస్థాయిలో ఇంజనీరింగ్, అటవీ, వైద్యసర్వీసుల యేర్పాటును గూర్చి అంతిమ నిర్ణయం చేసేందుకు అన్నిరాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు నవంబర్ 8, 9తేదీలందించట సమావేశమయివున్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి యేర్పాటు చేయుచున్న యీ సమావేశం షెడ్యూల్ ప్రకారాలు. తెగలపై ధేబర్ కమిషన్ చేసిన సిఫార్సులను గూడా పరిశీలిస్తుంది.

సెంట్రల్ బ్యాంక్ హైద్రాబాద్

గ్రూపు ఫీఫ్ ఏజంటు శ్రీ వి. ఏ. దేవిత్రేశివ తేది ఉదయం జేగం బజారులో సెంట్రల్ బ్యాంకు శాఖకు ప్రారంభోత్సవం జరిపారు. 10వ తేదీ నుండి బ్యాంక్ పనిచేస్తుంది.

మలయా ప్రధాని కరాచీ ప్రయాణం

బొంబాయి, అక్టో 9

మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నేడు ఉదయం యం. వి. మలియా నౌకలో యిచటినుండి కరాచీకి వెళ్ళారు వీరు పాకిస్తాన్‌లో 10 రోజులపాటు అధికార హోదాలో పర్యటిస్తారు.

మలయా ప్రధాని అక్టోబర్ 21 న ఢాకా (తూర్పు పాకిస్తాన్) నుండి మద్రాసుకు తిరిగివచ్చి భారతదేశ పర్యటన నారంభిస్తారు. ఢాకానుండి మద్రాసుకు తిరిగివస్తూ అక్టోబరు 20న కలకత్తాలో ఆగుతారు.

రష్యా సహాయానికి యెమెన్ అభ్యర్థన

జోక్యం విరమించుకోవాలని బ్రిటన్‌కు హెచ్చరిక

కైరో, అక్టో 9

యెమెన్ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోడాన్ని బ్రిటన్ విరమించకపోతే అన్ని శాంతి కాముక దేశాలనుండి తాము పైనిక సహాయాన్ని అర్థించగలమని యెమెన్ రాజ్యమంతా విప్లవకారులనుండి తన పేనలు స్వాధీనం చేసుకున్నాయని చెప్పాడని తెలుస్తున్నది కూడా- తమ పక్షుత్వాన్ని గుర్తించాల్సిందిగా కూడా ఆతడు అర్థించాడట- అందుకు జవాబుగా తిరిగి జోర్డాన్ రాజు అన్ని రంగాలలో యెమెన్ రాజు పక్షుత్వాన్నే తాము బలపరుస్తామని హామీ ఇచ్చాడనికూడా తెలుస్తున్నది-

యెమెన్ రాజ్యానికి వారసుడనని చెప్పుకుంటున్న ఎహ్సన్ ఫిఖ్ ఇస్లామిక్ హసన్ నేడు అమ్మాన్‌నుండి జోర్డాన్ రాజుకుసందేశంపంపుతూ ఏవోకొన్ని నగరాలుకన్న మిగిలిన యెమెన్ రాజ్యమంతా విప్లవకారులనుండి తన పేనలు స్వాధీనం చేసుకున్నాయని చెప్పాడని తెలుస్తున్నది కూడా- తమ పక్షుత్వాన్ని గుర్తించాల్సిందిగా కూడా ఆతడు అర్థించాడట- అందుకు జవాబుగా తిరిగి జోర్డాన్ రాజు అన్ని రంగాలలో యెమెన్ రాజు పక్షుత్వాన్నే తాము బలపరుస్తామని హామీ ఇచ్చాడనికూడా తెలుస్తున్నది-

సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం

మూడవసంపుటం అక్టోబరు 18న సాయంత్రం 4-30 లకు ఆంధ్ర సారస్వత పరిషత్తువారిలో కేంద్ర సమాచార మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగే సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి ఆవిష్కరిస్తారు.

అలీగఢ్ విశ్వవిద్యాలయం

అలీగఢ్ అక్టో 9

అలీగఢ్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునిగా నున్న బి ఎఫ్. హెచ్. బి. క్యాజ్లి చార్జి తీసుకున్నారు-

[illegible] పనులు చేపట్టు యెన్నో సందర్భాల్లో ప్రణాళికా సంఘం ఒత్తిడి తెస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ మధ్య రూపొందించిన అజనపశిస్తుచట్టం అందువల్లే కనుక ప్రజలు వ్యతిరేకోద్యమం ద్వారా చట్టాన్ని వ్యతిరేకించాలని ఆయన అన్నారు-

దక్షిణ కొరియాలో ఆత్మహత్యలు

అన్ని దేశాలకన్నా అధికమట

సియోల్, అక్టో 9

ప్రపంచంలో అన్ని దేశాలకన్నా దక్షిణ కొరియాలో ఆత్మహత్యలు అధికం. సంవత్సరంలో సరాసరి ప్రతి లక్ష మందికి 28 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సియోల్ కొరియా వైద్య కళాశాల ప్రొఫెసర్ తెలిపారు. ఈ హత్యలకు ముఖ్యకారణాలు పేదరికం, మనస్సుకు బాధకలుగుటఅని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం జనవరి నుండి 8 వేల మంది సియోల్ పౌరులు ఆత్మహత్యా ప్రయత్నం చేశారని, వీరిలో చాలామందిని సాంఘిక సేవకులునివారించారని, ఆత్మహత్యలకు ముఖ్యస్థానమైన హాన్‌నది వంతెన మధ్యలో సాంఘిక కార్యకర్తలు ఒక శిబిరాన్ని వెలగొల్పారని ప్రొఫెసర్ తెలిపాడు.

ఆత్మహత్యకు పాల్పడు ప్రతిముగ్గురిలో ఒక మహిళ యున్నట్లు ఆయన చెప్పాడు. ఇది కూడ ఒక ప్రపంచ రికార్డే.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

విజయవాడ, అక్టో 9

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మూడవ వార్షిక సమావేశం అక్టోబర్ 18 నుండి 21 వరకు యిచట జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాల ఒక లక్ష మంది సభ్యుల పక్షాన 400 మంది ప్రతినిధులు యిందు పాల్గొంటున్నారని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ నేడిచట తెలిపారు.

ప. గోదావరిలో వరదలవల్ల నష్టం

ఏలూరు, అక్టో 9

పశ్చిమగోదావరి జిల్లాలో ఈమధ్య వరదలవల్ల దాదాపు 6500 యిండ్లు నష్టపడ్డాయని, ఒకలక్ష యెకరాల్లో వంటచేన్లకు నష్టం కలిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ జిల్లా పర్యటన జరిపినతర్వాత యీ విషయము వెల్లడించారు.

కృష్ణాజిల్లా చల్లపల్లిలో పంటలకు క్రిమిసంహార కౌషధాల్ని విమానం ద్వారా చల్లించే కార్యక్రమాన్ని 7 వ తేదీన రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి ప్రారంభించారు.

నగరానికి గాల్‌బ్రెత్ రాక

నాగార్జునసాగర్ సందర్శనకుకూడా ఏర్పాటు

హైదరాబాదు, అక్టో 9

అమెరికన్ రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రెత్ పతివ్రతంగా అధికారులు, అమెరికన్ పత్రికా ప్రతినిధులు 80 మందితో కలసి హైదరాబాదుకు రేపు వస్తారు. ఆయన తన వెంట హెలికాప్టర్ పెట్టు, ఫిలిము యంత్రములు రావటం జరుగుతోంది. యీ పర్యటనలో కొంత మంది భారత పత్రికా ప్రతినిధులు కూడ పాల్గొంటారు.

అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ పర్యటనకుపయోగించే ప్రత్యేక రైలులో దేశంలో అమెరికా ఆర్థిక సహాయంతో అభివృద్ధిచేయబడే పెక్కు ప్రాంతాలందు జరుగుతుంది. ఈ ప్రత్యేక రైలు యీనెల 10 వ తేదీ వుదయం 11-15 నిముషాలకు యిక్కడికి వస్తుంది. తర్వాత శ్రీ గాల్‌బ్రెత్ పత్రికావ్యక్తులు యిక్కడినుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతానికి వెళ్లి అక్కడ జాం స్థలాన్ని అమెరికన్ యేజెన్సీని నాగార్జున కొండ (నవ్వకొండ) (శిథిలాలను) సందర్శించి అదే రోజు సాయంత్రానికి నగరానికి తిరిగి వస్తారు. అనంతరం రాష్ట్ర సమాచార వ్యాయశాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు గాల్‌బ్రెత్ గౌరవార్థం అల్పాహార విందు చేస్తారు.

పారిశ్రామిక విస్తరణ శాఖోద్యోగులకు కొరత

తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టో 9

దేశంలోని ఐదు పారిశ్రామిక సేవా సంస్థలలోగల శిక్షణ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక లేఖ వ్రాస్తూ కేంద్ర సమాజాభివృద్ధి, సహకార యతీరాజ్య, సహకార మంత్రిత్వ శాఖ కోరింది.

వివిధ రాష్ట్రాలలో 1962 అక్టో 1వ తేదీ నాటికి మొత్తం 1168 మంది పారిశ్రామిక విస్తరణాధికారులు కొరత వుందనీ యిందువల్ల ప్రజలలో పారిశ్రామిక కార్యక్రమాలకి దెబ్బ తగులుతుందనీ తెలియజేస్తూ అహమదాబాదు, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీలలోని ఐదు పారిశ్రామిక సేవా సంస్థలలో తమవారి శిక్షణ తరగతులు 1963 జనవరిలో ప్రారంభమవుతాయనీ, ఆ కొరతను వినియోగించుకోవలసిందనీ కేంద్ర సమాజాభివృద్ధి పంచాయతీరాజ్య, సహకార మంత్రిత్వశాఖ కోరింది.

నమితిలో అల్జీరియా ప్రవేశం

ఇఫుల్లాఖాన్ సంతోషప్రకటన

న్యూయార్క్, అక్టో 9

ఐక్యరాజ్యసమితి సభ్యదేశంగానే నేడు అల్జీరియా సమితిలో చేర్చుకోబడిన తర్వాత సమితి చీఫ్ ఆఫ్ ప్రొటోకాల్ ప్రభాని అహ్మద్ బెన్‌బెల్లా నాయకత్వంలోగల అల్జీరియా ప్రతినిధి వర్గాన్ని దానికి సర్వేశం పదస్థానంలో తీసుకొని కూర్చోబెట్టారు. అల్జీరియన్ మరియు అర్జంటయన్ ప్రతినిధి వర్గాలమధ్య అల్జీరియాకు స్థానం కల్పించబడింది.

సమితిలోకి అల్జీరియా సభ్య దేశంగా ఆహ్వానింపబడటాన్ని జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఇఫుల్లాఖాన్ ప్రస్తావిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.

కర్నూలుజిల్లాలో కాంగ్రెసు సభ్యత్వం

కర్నూలు, అక్టోబర్ 9

కర్నూలు జిల్లాలో దాదాపు 60 వేల ప్రాథమిక సభ్యులుగాను, 872 మంది క్రియాశీల సభ్యులుగా చేరినట్లు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిడుదవోలు వెంకట సుబ్బయ్య ప్రకటించారు.

తర్వాత శ్రీయుతులు వి. రంగారెడ్డి, డి.వెంకటయ్య, కె.ఇ. మాదన్న, కె. విజయభాస్కర్ రెడ్డి నాయకత్వ ఫారములు ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయములో చేరినట్లుకూడా తెల్పారు. (వ. వి.)

ప్రేంచంద్ 21వ వర్ధంతి

అలహాబాద్, అక్టోబర్ 9

ప్రఖ్యాత నవలా రచయిత ముంషీ ప్రేమ్‌చంద్ 21వ వర్ధంతి ఉత్సవము ఇక్కడ జరుపబడింది. హిందీ కవయిత్రి శ్రీమతి మహాదేవి వర్మ మిశ్రానందన్ పంత్, కాలకృష్ణరావు, ఉపేంద్రనాథ అశక్ ప్రొఫెసర్ ఎస్. సి. దేవు, ప్రేమ్‌చంద్ కొంతి పాహిత్యానికి చేసిన సేవను వర్ణించారు.

కుళకృష్ణపక్షం: ఆశ్వయుజ కుళపక్షదశమి ఉ8-12 ద్వాదశి తె5-18 ధనిష్ఠ ఉ10-53 పా వ 5-29 మొ: 6-08 వరకు (శాలివాహన శకము: 18-7-1884) 10-10-1962 బుధవారము

> "ఒదవు వృత్తురక్తమున బుద్ధుదము లెసంగి పుట్టకొక్కులై యవి జనళోజ్యభావ మొంది విపాటిక ద్విజయోగ్య శాఖి పన్నములు గావు ధర్మ సంపన్న చరిత."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం 35280

10 అక్టోబర్ 1962

బుధవారము

కమ్యూనిస్టుచైనాకు తగిన జవాబు

—[0]—

భారత దేశపు తూర్పు భాగములోని నేఫా ప్రాంతములో కొద్దిరోజులనుండి కమ్యూనిస్టు చైనా జరుపుచున్న దురాక్రమణలకు స్వస్తిచెప్ప నంతవరకు పెకింగ్ ప్రభుత్వముతో యేవిధమైనసంభాషణలనుగాని, చర్చలనుగాని జరుపబోమని భారత ప్రభుత్వము స్పష్టపరచినది. భారత ప్రభుత్వము గావించిన యీ స్పష్టీకరణ భారత ప్రజల అభిప్రాయాలకు అనుగుణముగా నున్నది. ఇట్టి నిర్ణయమును తీసుకొన్నందుకు భారత ప్రభుత్వమును అభినందించవలసి యున్నది. ఒక వంక కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులు దురాక్రమణలు జరుపుచున్నప్పటికిని మరొకవంక వారితో సరిహద్దు సమస్యలను పరిష్కరించు కొనుటకు అనువైన వాతావరణమును యేర్పరచుటకు అవసరమైన సంభాషణలను జరుపుటకు భారతప్రభుత్వము పచేపదే తన సంసిద్ధతను యిటీవలివరకు ప్రకటించుచు వచ్చినది; కానియిప్పుడు అమాత్రము సంభాషణలకైనా దురాక్రమణలు సాగుచున్నంత కాలము వీలులేదని భారత ప్రభుత్వము ప్రకటించినది. భారతప్రభుత్వము యికముందు అవలంబించ దలచిన దృఢవైఖరికి యీ ప్రకటనను నిదర్శనముగా పేర్కొనవచ్చును.

ఇటీవల కమ్యూనిస్టు చైనా రాయబార కార్యాలయానికి భారత ప్రభుత్వము అందజేసిన లేఖలో వివరించినట్లు యెక్కడ వీలు చిక్కితే అక్కడ భారత భూభాగాన్ని కబళించడానికి ప్రయత్నించడము ద్వారా తమ దురాక్రమణ తత్వాన్ని, యుద్ధోన్మాదాన్ని, సామ్రాజ్య విస్తరణ విధానాలను కొనసాగించుటకే కమ్యూనిస్టు చైనా ప్రభుత్వము నిశ్చయించు కొన్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును. కమ్యూనిస్టు చైనా యొక్క యీ దురుద్దేశాలను ప్రపంచము యెన్నడో పసి కట్టినది. కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులు, దురహంకారులు, సామ్రాజ్యవాదులు ఒకపథకము ప్రకారము భారతదేశభూభాగాలపైన దురాక్రమణలను కొనసాగించుచున్నారు. విశాలాస్పదంగా తయారయిన పశ్చిమ సరిహద్దును గూర్చి మాత్రమే చర్చలు జరుపాలని భారత దేశపు అభిప్రాయము; కాని మొత్తము సరిహద్దును వివాదాంశంగా చిత్రించడానికి కమ్యూనిస్టు చైనా కుట్రపన్నుచున్నది. ఇందుకొరకు నేఫా ప్రాంతములోగూడ కమ్యూనిస్టు చైనా దురాక్రమణలను తలపెట్టినది. ఇది వరకు మక్ మోహన్ రేఖను అంతర్జాతీయసరిహద్దుగా చైనాకమ్యూనిస్టులు అంగీకరించియుండిరి; అయితే తిరిగి యిప్పుడు అదే రేఖను భారత తూర్పుప్రాంతములో చైనా కమ్యూనిస్టులు అతిక్రమించుచున్నారు.

మక్ మోహన్ రేఖను కమ్యూనిస్టు చైనా గౌరవించగలదని మనదేశములోని కామరేడులు, మావోభక్తులు యిదివరలో చిలుకపలుకులు పలికినారు. మరి యిప్పుడు యీ పెకింగ్ భక్తగణము నోటినుండి మాట పెకలుటలేదు. తమకు రహస్య సమాలోచనలలో పెకింగ్ గురువులు యిచ్చిన మాట యేమైనదో భారతకామరేడులు జవాబుతః ఆలోచించలేదు; ఎందుకంటేవీరికిఆలోచించవలసిన అవసరములేదు. భారత కామరేడులు కమ్యూనిస్టు చైనా దురాక్రమణలను ఖండించనంతమాత్రమున మరచిపోయేది యేమీలేదు. భారత ప్రజలు నిత్యజాగరూకులై అన్ని విషయాలను గమనించగలరు.

—

పేరుగుచున్న ధరల నరికట్టాలని అహమదాబాదులో సత్యాగ్రహం

శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ తప్ప మిగతా సత్యాగ్రహుల అరెస్టు

అహమదాబాద్, అక్టో 9

మాజీ గుజరాత్ జనతా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ యం పి. వాయకత్వాన 9గురితో కూడి ఒక సత్యాగ్రహము జరిపి పెరుగుచున్నధరల నరికట్టాలని అభ్యర్థిస్తూ నేడు ఉదయము యిచట కలెక్టర్ కార్యాలయము ముందు ప్రదర్శనకు దిగగా యాజ్ఞిక్ తప్ప మిగతా సత్యాగ్రహులను పోలీసు అరెస్టు చేసింది. అరెస్టయినవారిలో పరిషత్తుకార్యదర్శి శ్రీ పాల్ లాల్ షా గూడా యున్నారు.

తనమగూడా అరెస్టు చేసినట్లేనా యని శ్రీ యాజ్ఞిక్ పోలీసులను ప్రశ్నించగా తెలదని సమాధానమొచ్చింది. ఆ తర్వాత ఆయన అర్థిక విభాగాలకు, పెరుగుచున్న ధరలకు వ్యతిరేక నినాదాలు చేస్తూ కలెక్టరేటులో తిరిగాడు.

అంతకు ముందు సత్యాగ్రహుల వాయకత్వంలో ఒక ఊరేగింపు తీయబడింది. ఊరేగింపు కలెక్టర్ కార్యాలయముందుకు చేరగానే పోలీసులు అరెస్టు చేశారు.

—

భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

ఢిల్లీకి తిరిగి రాక

న్యూఢిల్లీ, అక్టో 9

సోవియట్ యూనియన్ మంగోలియాలకు లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ వాయకత్వాన వెళ్ళిన భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఆ రెండు దేశాల పర్యటనను పూర్తి చేసుకొని ఢిల్లీకి వచ్చింది. సర్దార్ హుకుంసింగ్ పాలం విమానాశ్రయంలో మాట్లాడుతూ ఈ దేశాలలో ఎక్కడ చూచినా శాంతితృష్ణ భారతదేశంపట్ల మహాభావం కాన్పించిందని భారత దేశం అభివృద్ధి పాధనకై చేస్తున్న కృషిని ఈ దేశాలు ప్రశంసించినవని తెలిపారు.

—...

పారిశ్రామికవేత్త కిర్లోస్కర్ మృతి

బొంబాయి, అక్టో 9

మెదడులోని రక్తనాళాలు పగుళ్లవల్ల నిన్న ఇచట పారిశ్రామికవేత్త ఆర్. ఎస్. కిర్లోస్కర్ మరణించాడు. మరణ సమయానికి ఆయన కయస్సు 60 సంవత్సరాలు.

భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

ఢిల్లీకి తిరిగి రాక

న్యూఢిల్లీ, అక్టో 9

సోవియట్ యూనియన్ మంగోలియాలకు లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ వాయకత్వాన వెళ్ళిన భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఆ రెండు దేశాల పర్యటనను పూర్తి చేసుకొని ఢిల్లీకి వచ్చింది. సర్దార్ హుకుంసింగ్ పాలం విమానాశ్రయంలో మాట్లాడుతూ ఈ దేశాలలో ఎక్కడ చూచినా శాంతితృష్ణ భారతదేశంపట్ల మహాభావం కాన్పించిందని భారత దేశం అభివృద్ధి పాధనకై చేస్తున్న కృషిని ఈ దేశాలు ప్రశంసించినవని తెలిపారు.

—...

బలవర్ధకాహార పరిశోధనపట్ల ఇతోధికమైన శ్రద్ధ

అవసరమని గవర్నర్ శ్రీ ఎస్.ఎం శ్రీనగేశ్ పలహా

హైదరాబాద్, అక్టో 9

ఆంధ్రప్రదేశ్ గవర్నరు జనరల్ ఎస్. ఎం. శ్రీనగేష్ నేడు హైద్రాబాదులోని బలవర్ధకాహార పరిశోధన ప్రయోగశాలల్లో అంతర్జాతీయ బలవర్ధకాహార గోష్ఠిని ప్రారంభిస్తూ బలవర్ధకాహార రంగంలోనూ, ఆరోగ్య రంగములోనూ పరిశోధనలను హెచ్చించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

"చరిత్రాత్మకమైన యీ హైద్రాబాదు నగరంలో బలవర్ధకాహారంపై జరుగుతున్న ఈఅంతర్జాతీయగోష్ఠిలో పాల్గొనుటకు వచ్చినవారికి నస్వాగతము చెప్పుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలేగాక అనేక ఇతర దేశాలు కూడా యీ గోష్ఠి కార్యక్రమాలలో పాల్గొనడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆహార, వ్యవసాయసంస్థ 'యునిసెఫ్' వంటి అంతర్జాతీయ సంస్థలు దీనిని తలపెట్టడం యీ గోష్ఠి విజయానికి శుభసూచకా"లని అన్నారు వీరు.

గవర్నర్ తమ ప్రసంగములో ఇంకా ఇలా తెలిపారు:

"ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అయిన హైద్రాబాదులో యీ మహాసభను యేర్పాటుచేయడం బాగేతో సంతృప్తిని కలిగిస్తున్నది. గత మూడు దశాబ్దాలుగా దక్షిణ భారత దేశంలోని కూనూరులోవున్న జాతీయ బలవర్ధక ఆహార పరిశోధనాలయాలను హైద్రాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం విశాల ఆవరణలో నెలకొల్పడమే బహుశా దీనికి కారణము కావచ్చు. దీనితోడు యీ నగరం ప్రత్యేకతలు మరి కొన్ని ఉన్నాయి. కుతుబుషాహీ రాజవంశంలోని ఐదవ పరిపాలకుడయిన సుల్తాన్ మహమ్మదు ఖులీ కుతుబుషా 1591 లో మూసీనది తీరాన స్థాపించిన యీనగరం భారత దేశంలో వాగ్గనపెద్ద రాష్ట్రానికి రాజధానిగా నేడు వినిపిస్తున్నది. యీ నగరం జనాభా 1.25 మిలియన్లు. భారతదేశంలో ఐదవ పెద్దనగరంగా ఇది గణుతికెక్కింది. తగు మాత్రం వర్షాలతో యిక్కడి శీతోష్ణస్థితి ఆహ్లాదకరంగా ఉంటుంది. కళాపైదర్శనం ఉట్టిపడే చరిత్రాత్మక కట్టడాలు, మహా సౌధాలు, మ్యూజియంలాంటి దర్శనీయ స్థలాలు యీ నగరంలో ఎన్నో ఉన్నాయి. చరిత్ర మార్పులను చూచిన గోల్కొండ కోట, చార్‌మినారు, మక్కామసీదు, ఫలక్‌నుమా భవనం, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆకర్షణ కలిగించే యితర చూడదగ్గ ప్రదేశాలెన్నో ఉన్నాయి. అయితే పాత వర్ధతి మారక నవీనాభివృద్ధిని సూచిస్తూ మార్పు తెచ్చుతుంది. ఆధునిక భవనాలను, ఉస్మానియా విశ్వవిద్యాలయంవంటి విజ్ఞాన మందిరాలను కూడా మీరు ఇక్కడ చూడవచ్చు.

"మీకు సమయముంటే అద్భుత శిల్పకళా నైపుణ్యాలకు ప్రసిద్ధి నొందిన అజంతా, ఎల్లోరా గుహాలయాలు, రాతిపై దేవాలయం, పొడవైనదేవుడు, బహుశార్థ సాధక ప్రాజెక్టుగా నిర్మింపబడుతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టులను దర్శించాలని నేను కోరుతున్నాను.

హైద్రాబాదులో ప్రసిద్ధికెక్కిన బలవర్ధక ఆహార పరిశోధనా లేబొరేటరీలను గురించి సదస్యులకు ప్రత్యేకముగా తెల్పనవసరంలేదు. భారతదేశములో మొదటిదయిన యీ ప్రధాన జాతీయ బలవర్ధక ఆహార పరిశోధనా సంస్థ బలవర్ధక ఆహార విజ్ఞానరంగంలో విలువయిన కృషి చేసింది. అంతేగాక మన ఆహార పదార్థాలలో గల కొరతలను లోపాలనూ గురించిన విజ్ఞానాన్ని మనకు అందజేసింది.

ఆహార పరిమాణం విషయములో ప్రపంచంలో 600 నుండి 700 మిలియనుల ప్రజలకు పరిఅయిన ఆహారం లభించడంలేదని అంచనావేశారు. బలవర్ధకాహారం విషయంలో ప్రపంచములో 1000 నుండి 1300 మిలియనుల ప్రజలకు అంటే ప్రపంచ జనాభాలో మూడవ వంతు మందికి బలవర్ధక ఆహారం లభించడంలేదు. అంతేగాక భారతదేశం అంతర్భాగమైవున్న దూరప్రాచ్య ప్రాంతంలో యీశతాబ్దము ఆఖరువరకు ఆహార పదార్థాల పరిస్థితిలో 900 శాతం పెరుగుదల కావల్సి ఉందని మాచించారు. అంతర్జాతీయ ఆహార వ్యవసాయ సంస్థమాచించిన స్థాయిని చేరుకోవడానికి వీలుగా యీమార్పుల చేశారు.

489 మిలియనుల జనాభాగల మన యీ ఉపఖండంలోని ప్రజలలో ఆహారపు అలవాట్లు వివిధరకాలుగా ఉన్నాయి. అందువల్ల పరిశోధనలు మొత్తం ప్రాంతాలకు వర్తించినవై ఉండాలి. పారిశ్రామిక ప్రగతి త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నా 80 శాతం ప్రజలు దాదాపు 6 లక్షల గ్రామాలలో నివసిస్తున్న భారతదేశములో ఆహార వ్యవహారాలు, ప్రజల దృక్పథంలో మార్పు మందగొండిగా జరుగుతుంది. అందువల్ల ప్రజల ఆరోగ్య అభివృద్ధిలో అత్యంత శ్రద్ధగల వైజ్ఞానికులు ప్రజల సంస్కృతి, ఆచార పద్ధతులను వారి దృక్పథాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఆహారాన్ని గూర్చి ఒక్కొక్కరికి ఒక్కొక్కవిధమైన అలవాట్లు, ఆచారాలు, పద్ధతులు ఉంటాయి. వీటిని సులభంగా తొలిపివుచలేం, తొందరగా మార్చలేం.

(చివరి పేజీ చూడుడు)

—

కేరళ మంత్రివర్గంలో శ్రీ గోవిందన్ నాయర్ చేరిక

గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం

త్రివేంద్రం, అక్టో 9

కేరళ నూతన మంత్రివర్గంలో శ్రీ యం. పి. గోవిందన్ నాయర్ నేడు ప్రమాణం స్వీకరించారు. గవర్నర్ శ్రీ వి.వి. గిరి ప్రమాణము స్వీకరింపజేశారు. శ్రీ గోవిందన్ నాయర్ కొట్టాయం నియోజకవర్గము నుండి కాంగ్రెసు టికెట్‌పై కానన సభకు యెన్నుకోబడ్డారు. వీరు ప్రమాణం స్వీకరించుటతో మంత్రుల సంఖ్య 8కి పెరిగింది. ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ యితర 6 గురు మంత్రులు, అధికార, అనధికార ప్రముఖులునేటి ప్రమాణోత్సవానికి హాజరయ్యారు.

మిశ్రమ మంత్రివర్గము నుండి పి.యస్.పి. వర్గులు వైదొలగుకున్న తర్వాత యిపుడు కేరళలో కాంగ్రెస్ మంత్రివర్గమే యుంది. పి.యస్.పి. మంత్రులిద్దరు రాజీనామా లిచ్చారు. శ్రీ గోవిందన్ నాయర్ తప్ప మరెవ్వరినీ మంత్రి వర్గంలో చేర్చుకొనుటలేదని ముఖ్యమంత్రి గతరాత్రి వెల్లడించారు. కాకుండ పునర్విభజన గూడా యీ సాయంత్రం ప్రకటించబడును.——

సికింద్రాబాద్ డివిజన్‌కు నీళ్ళ ట్యాంకుతో కూడిన డీసెల్ లారీ

ఖరీదుచేయుటకు నగరమున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయం

హైద్రాబాదు, అక్టో 9

సికింద్రాబాద్ మున్సిపల్ కార్యాలయము కొరకు వెయ్యిగాలన్లు కెపాసిటీగల నీళ్ళట్యాంకు అమర్చిన ఒక డిజిల్ లారీని ఖరీదు చేయుటకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నిశ్చయించింది. కార్పొరేషన్ స్థాయీ సంఘ సభ్యులు యీ అంశాన్ని పరిశీలించిమీదట యీడిజిల్ లారీని, కొనుటకు రూ 88,768 లు మొత్తమును మంజూరుచేశారు. ఈ లారీద్వారా నల్లాలులేని ప్రాంతాలకు నీళ్ళు సరఫరా చేయవలసివారికి మంచినీటి సరఫరా చేయబడుతుంది.

—

మహారాష్ట్రలో ఆరు విశ్వవిద్యాలయాలు

శివాజీ విశ్వవిద్యాలయానికి దసరావాడు ప్రారంభోత్సవం

కొల్హాపూర్, అక్టోబర్ 9

మహారాష్ట్రలో క్రొత్తగా స్థాపించబడిన శివాజీ విశ్వవిద్యాలయానికి నిన్న దసరా సందర్భంగా శంఖుస్థాపన ప్రాయ ప్రారంభోత్సవం జరిగింది.

ఈ విశ్వవిద్యాలయ కులపతి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. జి. పవార్ పూజాదికముల జరిపి ఛత్రపతి శివాజీ చిత్రాన్ని పుష్పమాలాలంకృతము చేశారు. ఈ విశ్వవిద్యాలయాన్ని కలుపుకొని మహారాష్ట్రలో ఆరువిశ్వవిద్యాలయాలయినవి. ఈ ఆరువిశ్వవిద్యాలయాలు, బొంబాయి యూనివర్సిటీ, పూనా యూనివర్సిటీ, నాగపూర్ యూనివర్సిటీ, మరాట్వాడా యూనివర్సిటీ, బొంబాయిలోని భారతీయ మహిళా విశ్వవిద్యాలయం.—

మరిరెండు సోవియట్ అకేడియా విమానాలు ఈజిప్టు చేరిక

కైరో, అక్టో 9

యమన్ రాజ వంశీకుల మద్దతు దార్లకు ఆయుధాల చేరవేయడానికై పంపిన మరిరెండు సోవియట్ అకేడియా విమానాలు ఎగువ ఈజిప్టులో దిగినవి. ఇట్టి విమానాలు రెండు ఇదివరకు ఈజిప్టుకు చేరిన సంగతి జ్ఞాపకమే.

క్రమశిక్షణ కలిగిన పౌరులుగారూపొందండి

యువకులకు గవర్నర్ విజ్ఞప్తి

హైద్రాబాదు, అక్టోబర్ 9

దేశములోని యువకులను క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎన్.సి.సి. కేడెట్‌లు దళాలు నిర్వహించబడుతున్నాయని రాష్ట్ర గవర్నరు జనరల్ ఎస్. యం. శ్రీనగేశ్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఉప్పల్ గూడాలోని ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో నిర్వహింపబడుతున్న ఎన్.సి.సి. వార్షిక శిక్షణ శిబిరములో నిన్న జరిగినవేళలో రాష్ట్ర గవర్నర్ ప్రసంగిస్తూ యీ శిబిరంలో సైనిక క్రమశిక్షణను పాటించటము గమనార్హమన్నారు ఎన్.సి.సి. శిక్షణలో పాల్గొనవలసినదని యువకులకు విజ్ఞప్తి చేశారాయన.

ఈ శిబిరాలలో శిక్షణ పొందిన బాల బాలికలకు చాని ప్రయోజనాలు వెంటనే కనబడక పోయినా వారి భవిష్యత్జీవితములో ఎంతో ఉపయోగపడగలవని గవర్నర్ జనరల్ శ్రీ ఎస్. యం. శ్రీనగేశ్ చెప్పారు. సభకు 2వేల మంది కేడెట్లు హాజరైనారు. శిబిరం అధ్యక్షుడ్డ కర్నల్ నిర్వహించబడ్డ వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన ఎన్-సి-సి- కేడెట్లకు రాష్ట్ర గవర్నర్ బహుమతులు అందచేశారు. ఆయన శిక్షణ శిబిరానికి రాగా వేశిబిర నిర్వాహకులు కేడెట్లు ఘనమైన స్వాగత మిచ్చారు.

—

మేడ్చెల్‌లో పారిశ్రామికవాడ

వచ్చే సంవత్సరం నెలకొల్పబడుతుందని లఘు పరిశ్రమల మంత్రి వెల్లడి

సికింద్రాబాదు, అక్టో 9

సికింద్రాబాదుకు 12 మైళ్ళ దూరములో నున్న మేడ్చల్ బహిరంగ సభలో ప్రసంగించుచు రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య, మేడ్చల్ గ్రామములో వచ్చే సంవత్సరం గ్రామీణ పారిశ్రామిక వాడ స్థాపనకు కృషి జరుగగలదని హామీ యిచ్చారు. సభకు బ్లాక్ అధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రామారెడ్డి అధ్యక్షత వహించారు. జాలూరు కాంగ్రెస్ అధ్యర్యమున ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో యూనియన్ సివిల్ సర్వీసెస్ డిప్యూటీ మంత్రి శ్రీ అహమ్మదు మొహియుద్దీన్ ప్రసంగించుచు, ఆంధ్రప్రదేశ్‌లో వ్యాయామము, క్రీడల పట్ల ప్రజలు ప్రదర్శించుచున్న ఆసక్తిని ప్రశంసించుచు భారత దేశం తిరిగి ప్రపంచ హాకీ ఛాంపియన్ షిప్పును పొందించగలదని ఆశాభావం వ్యక్తంచేశారు. సభకు పి. డబ్ల్యు. డి సూపరింటెండింగ్ ఇంజినీర్ మేజర్ రంగస్వామి అధ్యక్షతవహించారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ బి- యం- రాజ్ స్వాగతం తెలిపారు- శ్రీ కె-యం- ఖాన్, శ్రీ టి అంజయ్య, ఎం-ఎల్-ఎ- శ్రీ యం. యం-హాషిమ్ ఎం-ఎల్-ఎ-లు గూడ ప్రసంగించారు-అనంతరం శ్రీ అహమ్మదు మొహియుద్దీన్ పిటిపోలీసులైన్సు మేడ్చల్, విజ్ఞర్ పేగ్రౌండు టీములకు బహుమతి ప్రదానము చేశారు- కార్యదర్శి శ్రీ రాజగోపాల్ అభివందనము అర్పించారు. (మా.ప్ర-వి)

—

యెమెన్‌కు 3 వేల ఈజిప్టు సైనికులు

కైరో, అక్టోబర్ 9

యమన్ ఉత్తరప్రాంతంలో యమన్ విప్లవప్రభుత్వం మరియు రాయలిస్టుల సైనికుల మధ్య పోరాటం సాగుతున్నది. యమన్ ప్రభుత్వ దళాలకు తోడ్పడటానికై 3 వేల ఈజిప్షియన్ పారాట్రూప్‌లు యమన్ రాజధానికి చేరినట్లు వార్త.

క్రొత్తగా యమన్‌గా ప్రకటించుకున్న హవన్ దళాలు మారిబ్‌కోటను ఆక్రమించుకున్నవని తెలుస్తున్నది. యమన్ ప్రభుత్వ రాజధాని సానాలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది. —

డా॥ వి. సుబ్బరాయన్ మృతికి నగర కార్పొరేషన్ సంతాప ప్రకటన

హైద్రాబాద్, అక్టో 9

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం డిప్యూటీ మేయర్ శ్రీ జయారావు అధ్యక్షతన ఈమధ్య జరిగింది. సమావేశంలో మహారాష్ట్ర గవర్నర్ డా॥ వి. సుబ్బరాయన్ మరణానికి సంతాపం తెలుపుచూ సామూహిక తీర్మానం చేయబడింది.

విషమిస్తున్న ఇండో - నేపాల్ సంబంధాలు

చైనాకు నేపాల్ సన్నిహితమౌతున్నపరిస్థితి

ఖాట్మండ్, అక్టోబర్ 9

ఇండియా వైపునుండి నేపాల్ సరిహద్దు ప్రాంతాలలో తిరుగుబాటుదారుల దాడులు హెచ్చే పక్షంలో నేపాల్ చైనాతో రక్షణ ఒప్పందాన్ని చేసుకునే అవకాశాలు స్పష్టంగా కాన్పిస్తున్నవి- నేపాల్ పెకింగ్ ప్రభుత్వం నుండి ఆయుధ సహాయాన్ని పొందే సూచనలు కలవు.

తూర్పు చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యి నేపాల్ వయి దురాక్రమణ జరిగే పక్షంలో చైనా ఆదుకొంటుందని చేసిన ప్రకటనను నేపాలీ వర్గాలు ఆహ్వానిస్తున్నవి. ఏ విదేశీ రాజ్యం దేశిలో తమ దేశం పాలిగా మారకోరదని తమ దేశాన్ని రక్షించుకోవడానికి నేపాల్ ఎట్టి కష్టాలైనా యెదుర్కొనగలదని నేపాల్ రాజు మహేంద్ర దసరా సందేశములో పేర్కొన్నారు. నేపాల్ తిరుగుబాటుదారులు భారత దేశాన్ని మరక్షితమైన స్వర్గంగా చేసుకొని తమదేశంపై దాడుల సాగిస్తున్నారని ఈ పరిస్థితి మారనితో ఇండియా నేపాల్ సంబంధాలు మరింత దెబ్బపడగలవని యీ సందేశంలో నేపాల్ రాజు హెచ్చరించాడు. భారతదేశం తన తప్పిదాలను ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని భారత దేశంతో సాంప్రదాయకంగా వచ్చే స్నేహ సంబంధాల ఇంకా నేపాల్ పరిపోషించుతో దలుస్తున్న దన్నారు.

—

సైనికసిబ్బందికి ప్రత్యేక అలవెన్సు

ఎత్తయిన ప్రాంతాలలో పనిచేసే వారికి

న్యూఢిల్లీ, అక్టో 9

ఉత్తర సరిహద్దు ప్రాంతంలో ఎత్తయిన ప్రదేశాలలోనూ, శీతోష్ణస్థితి అనుకూలముగా వుండని ఇతర ప్రాంతాలలోను పనిచేసే సాయుధ దళాల అన్నిరకాల సిబ్బందికి ప్రత్యేకం పెన్షేనటరీ అలవెన్సును భారతప్రభుత్వం మంజూరు చేసినదని కేంద్రరక్షణ మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

నెలకు సుబేదార్ మేజర్‌కు 70, సుబేదారుకు 65, జమేదార్‌కు 60 హవల్దార్‌కు 40 నాయక్‌కు 35 సిపాయికి 30 యన్‌సి(ఇ)కి 25 రుపాయలచొప్పున ఇవ్వబడును. కమీషను ఆఫీసర్ల విషయంలో వారి వారి హోదాలనుబట్టి నెలకు రూపాయలు 75 మంచి రు. 200 వరకూ ఉంటుంది. ఇదేవిధంగా నౌకా, వైమానికదళ సిబ్బందికి కూడ యిస్తారు. ఈనూతన్యం 1962 ఏప్రిల్ 1 నుంచీ అమలులోకి వస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

—

కేరళలో తిరిగి ఎన్నికలు జరుపాలి

మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయం

పాల్ ఘాట్, అక్టోబర్ 9

కేరళ మిశ్రమమంత్రివర్గం విఫలమైనందున రాష్ట్రంలో తిరిగి ఎన్నికలు జరుపాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి, కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ.యం. యస్. నంబూద్రిపాద్ నిన్న ఇచట అన్నారు.

రాష్ట్రాల పునర్విభజన తర్వాత కేరళలో యేర్పడిన కమ్యూనిస్టుప్రభుత్వాన్ని కూలత్రోయుటకు 1959లో మధ్యాంతర ఎన్నికలు జరిపి, కమ్యూనిస్టుపార్టీని పదవివినాశమొనరించుటకు మిశ్రమప్రభుత్వం యేర్పాటు చేయబడిందని, కానియిట్టి ఉద్దేశం నె

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

అక్టోబర్ 11 గురువారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, (విజయవాడ నుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, (విజయవాడ నుండిరిలే), 7-30 సంగీత పరిచయ కార్యక్రమము, 7-45 భక్తి సంగీత్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ), 1-30 లలిత్ సంగీత్ సి. రామకృష్ణ శర్మ, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 3-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 ఉర్దూలో కథల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 భారతీయ సంస్కృతి-ఉత్తరాది వారి వేష: యాత్రాస్థలాల ప్రసంగం వి. రామమూర్తి "రేణు", 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 విరామసంగీతం, 8-45 ఆర్. జి. హోవావర్: ఖయాల్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-3 జాతీయ కావ్య కార్యక్రమం, 10-00 ఆర్.జి. హోవావర్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

69.42 మీ (8655 కిలోసై)

6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కి లోసై)

మ: 12-30 హైదరాబాదు ఎవలె, 1-00 ఎమ్.ఎస్. మహాదేవన్, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎమ్. ఎస్. మహాదేవన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం.వా, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచనప్రసారసమాప్తి.

విజయవాడ

857 1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుశోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 ఎమ్.సి. హరిహర అయ్యర్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బల్లారి వెంకయ్య: నాదస్వరం, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాద్ నుండి రిలే), 1-00 అల్లూరు వెంకయ్య: నాదస్వరం, 1-30 గాంధి, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగము (హైదరాబాద్ నుండిరిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 లలిత సంగీతం, 9 00 అం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 జాతీయ కావ్య కార్యక్రమం, 10-00 సంగీత రూపకములనుండి పాటలు, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

దయానంద సరస్వతి గ్రంథాలయంలో గాంధీజయంతి సభ

హైదరాబాద్, అక్టోబర్ 9

దయానంద సరస్వతి గ్రంథాలయములో గాంధీజయంతి సందర్భములో యీనెల 2వ తేదీ సాయంత్రము జరిగిన సభలో ప్రముఖ రచయిత శ్రీ సింగరాజు లింగమూర్తి తమ రచనలలోని ఒక కథను చదివి సభ్యులనానందపరిచారు. సభకు శ్రీ వెంకట రెడ్డి (సంయుక్త కార్యదర్శి) అధ్యక్షత వహించారు. శ్రీ టి.వి. నరసింహులు వందన సమర్పణ చేశారు. ఉభయము చాదర్ ఘాట్ అర్యసమాజ్ శాఖ మంత్రి కె.ఆర్.శ్రీనివాసయ్య ఆధ్వర్యాన యజ్ఞము జరిగింది.

"గాంధీజయంతి ఉత్సవము"

అచ్చంపేట, అక్టోబర్ 9

ఈనెల 2వ తేదీన గాంధీజయంతి ఉత్సవము అతివైభవముగా అచ్చంపేటలో జరిగినది. సర్వోదయ కేంద్ర కార్యకర్తలు పంచాయతీసమితి ఇతర కార్యాలయముల ఉద్యోగస్థులు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ఈనాటి కార్యక్రమములో పాల్గొనిరి. హరిజన వాడలో "శ్రమదానము" గావింపబడెను. బీదలకు "వస్త్రదానం" మరియు "అన్నదానము" జేయబడెను. స్థానిక జూనియర్ బేసిక్ ప్రాథమిక పాఠశాలలో "సూత్రయజ్ఞ" కార్యక్రమము విజయవంతముగా జరుపబడెను.

ఉందా బజార్ జహోనుమా లోని శిథిలాస్థలానికి శిలా శే: మౌలానా హఫీజ్‌పుర్ రహమాన్ పేరు పెట్టబడుతుంది.

శిలా శే: మౌలానా జమయత్‌పుల్ ఉలేమా హింద సంస్థ అధ్యక్షులుగా ఉండేవారు. ఆయన పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు.

స్వతంత్ర రాజ్యముగా ఉగాండా అవతరణ

కాంపాలా (ఉగాండా), అక్టోబర్ 9

బ్రిటిషు పాలన క్రింద 68 సంవత్సరాలు గడిచిన తరువాత ఆఫ్రికా ఖండములో 83 వ స్వతంత్ర రాజ్యముగా ఉగాండా నేడు అవతరించింది.

ఉగాండా స్వాతంత్ర్యోత్సవ సందర్భముగా కొండలపైనుండి బాణసంచాలు రాకెటులు ప్రేల్చబడినవి. ఈ ఉత్సవాలలో పాల్గొనడానికి కెంట్ డ్యూక్ అతని సతిమణి ఎలిజబెత్ రాణి ప్రతినిధులుగా వచ్చారు.

ఉగాండా నూతన రాజధాని కాంపాలాలోని స్టేడియములో జరిగిన స్వాతంత్ర్యోత్సవ వేడుకలలో వేలాది జనం పాల్గొన్నారు.

సోవియటు యూనియన్ ఉగాండాతో దౌత్య సంబంధాల నెలకొల్పుకొంటానని ప్రకటన చేసింది. ఉగాండా ప్రధానికి ప్రజలకు స్వాతంత్ర్యోత్సవ సందర్భముగాతు శుభాకాంక్షలు తెలిపింది

భారతేతిహాసంపై ఉపన్యాసాలు

ఇద్దరు భారత ప్రొఫెసర్ల సోవియట్ యూనియన్ పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

భారత సోవియట్ ప్రభుత్వాలు 1952-53వ సంవత్సరపు సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమము క్రింద సోవియటు విశ్వ విద్యాలయాలలో ఆధునిక భారతేతిహాసాన్ని గురించి ఉపన్యాసాలిచ్చేందుకు ఇద్దరు భారత ప్రొఫెసర్లు డాక్టర్ మన్మథ్ నాథ్ దాస్ ఉత్కళ విశ్వవిద్యాలయము ప్రొఫెసర్ వి. ఎస్. దత్తాలను సోవియటు యూనియన్‌కు పంపాలని నిర్ణయించబడింది.

వారు నేడు తాష్కెండ్‌కుబయలు దేరుతున్నారు.

అదేకార్యక్రమం క్రింద టాగూర్ సాహిత్య పరిశోధకులూ పండితులూ అయిన శ్రీ హజారీప్రసాద్ ద్వివేదీ, శ్రీ కె. ఆర్. కృపలానీ, శ్రీ ప్రభాత్ కుమార్ ముఖర్జీలుకూడా సోవియటు యూనియనులో రెండువారాల పర్యటన జరుపుతారు. వారుకూడా ఇవాళే తాష్కెండుకుబయలు దేరుతున్నారు.

ముగ్గురు పండితులతోకూడిన తొలి జట్టు యీనెలాఖరు అగస్టులో సోవియటుయూనియన్‌ను సందర్శించింది.

రాజా సురేంద్రసింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

రాజా సురేంద్రసింగ్ సలగర్ ప్రణాళికా సంఘములో, ప్రత్యేక వ్యవసాయ కార్యక్రమాలవలాహోరు పదవిలో చేరారు.

జమ్మూ కాశ్మీరు రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాలు

కేంద్రంచే అదనముగా రు. 19.75 లక్షలు కేటాయింపు

శ్రీనగర్, అక్టో 9

జమ్మూ-కాశ్మీరు రాష్ట్రాన్ని జరుగుతున్న ఆర్థికసంవత్సరంలో అదనముగా రు. 19.75 లక్షలు కేటాయించడానికి కేంద్ర, నిర్మాణ, గృహ నిర్మాణ పరపరామంత్రిత్వశాఖ అంగీకరించింది ఈ మొత్తములో రు. 8 లక్షలు పరోయ పారిశ్రామిక గృహనిర్మాణ పథకానికి, మిగిలిన రు. 16.75 లక్షలూ భూముల స్వాధీనం. అభివృద్ధిపథకాలకూ వినియోగించ ఉద్దేశించబడింది.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో వివిధ గృహనిర్మాణపథకాల ప్రగతిని సమీక్షించేందుకు శ్రీనగర్‌లో రాష్ట్ర ప్రధాన మంత్రి, బక్షీగులామ్ మహమ్మద్, కేంద్రనిర్మాణ గృహనిర్మాణ పరపరా శాఖ మంత్రి, శ్రీ మెహర్ చంద్ ఖన్నాల మధ్య జరిగిన యీ సమావేశములో యీ నిర్ణయాలు చేశారు. ఈ చర్చలలో కేంద్రనిర్మాణ గృహనిర్మాణం, పరపరా మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ధర్మవీర శ్రీ ఖన్నాకు తోడ్పడ్డారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ ఖన్నా తృతీయప్రణాళికా కాలంలో గృహనిర్మాణపథకాలకు జమ్మూ-కాశ్మీరు రాష్ట్రి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చినందుకు హర్షం వెలిబుచ్చారు. ప్రణాళికాసంఘమంచి, జీవిక భీమా సంస్థ మంచి వీలయినంత అదనపు సొమ్మును రాబట్టడానికి తాను ప్రయత్నిస్తూన్నానని ఆయన తెలియజేశారు.

గృహనిర్మాణ పథకాలకు తృతీయ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించబడిన రు. 221 లక్షలూ చాలా తక్కువనీ, తమ రాష్ట్ర ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా అదనముగా రు. 156 లక్షలు కేటాయించాలనీ జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రిప్రధానమంత్రి బక్షీగులామ్‌మహమ్మద్ కోరారు. మురికి పేటల నిర్మూలనపథకం నిర్వహణకు కూడా సొమ్ము కేటాయింపును పెంచాలని ఆయన అన్నారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రి అదనపు అవసరాలను కేంద్రనిర్మాణ, గృహనిర్మాణ పరపరా మంత్రిత్వ శాఖ అత్యంత శ్రద్ధతో పరిశీలిస్తుందని శ్రీ ఖన్నా హామీ యిచ్చారు.

అహింసా కొరకు జంతునాశనం తగదు

గుంటూరులో రాష్ట్రిమంత్రిణి శ్రీమతి టి.ఎన్.సదాలక్ష్మి శ్లాఘన

గుంటూరు, అక్టో 9

ఈనెల 4న ఇక్కడ ఏకాదండయ్య హాలులో జరిగిన జీవరక్షా సంఘ ద్వితీయ వార్షికోత్సవాలను రాష్ట్రి దేవాదాయ శాఖామంత్రిణి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి ప్రారంభిస్తూ మాంసఆహారముకొరకు జంతువులను నాశనం చేయరాదని శరీరబలం సమకూర్చుకోడానికి శాకాహారమునే భుజించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సంఘ వార్షికోత్సవ సభకు రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిని డా: శ్రీమతి పి.సుశీలాదేవి అధ్యక్షత వహించారు. సంస్థఅధ్యక్షులు శ్రీ రామరాజు వెంకటేశ్వరరావు రాష్ట్రి మంత్రిణికి అహూతులకు స్వాగతము చెప్పారు. ఉపాధ్యక్షులు శ్రీ కె.బసివి రెడ్డి రాష్ట్రిమంత్రిణి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మికి స్వాగతపత్రం సమర్పించారు. మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి తమ ప్రసంగంలో తాను చిన్నప్పటి నుంచి జంతువులను మక్కువతో పెంచుతూ వుండేవారమని చెబుతూ జంతువులను ప్రేమతో చూడవలసిందని సూచించారు. కార్యదర్శి శ్రీ నాగభూషణంసంఘవార్షికనివేదికనుసభలో చదివారు. శ్రీయుతులు ప్రతివాది భయంకర వెంకటాచార్యులు (పంచవర్ష ప్రణాళిక ప్రచారశాఖాధికారి) వి. శరభాచారి (డి.ఇ.ఓ.), వి. కృష్ణస్వామిరాయుడు ప్రే:చంద్ మలాజీ, నిమ్మరాజు చిన్న వెంకటేశ్వర్లు, రఘుమల్ లైన్, కర్పూర స్వామిజీ ప్రభృతులు సభలో ప్రసంగించారు. జీవరక్షా సంఘం ఆధ్వర్యాన నిర్వహించబడ్డ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు డా: సుశీలాదేవి కప్పులు, పతకాలు, సర్టిఫికెట్లు బహూకరించారు. శ్రీ హరక్ చంద్ వందన సమర్పణచేశారు. ఫిలిం ప్రదర్శనముతో కార్యక్రమం ముగిసింది.

నిజామాబాద్ పాహి బీడీ వర్క్స్ కార్మికులకు బోనస్

హైదరాబాద్, అక్టో 9

నిజామాబాద్ పాహి బీడీవర్క్స్ యజమానులకు పనివారలకు పర్వదిన ఉన్నారు.

ఉగాండాకు యు. ఎస్. అప్పు

కాంపాలా, అక్టో 9

క్రొత్తస్వాతంత్ర్యం పొందిన ఉగాండాకు యునైటెడ్ స్టేట్సు రెండు మిలియన్ డాలర్ల ఋణాన్ని ఇస్తున్నది. ఈ అప్పును పదిహేను సంవత్సరాల లోగా వాయిదాతం వడ్డీపై తీర్చాలి. ఈ మొత్తం ఉగాండా పారిశ్రామిక వ్యవసాయ అభివృద్ధి పథకాలకు ఉపయోగించ బడుతుంది.

భారతీయ నర్తకి కుమారి కమల

ఈ నెల 12న అమెరికా ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 9

భరత నాట్యంలో సుప్రసిద్ధనటి కుమారి కమల భారత ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమము క్రింద అమెరికాలోని లాస్ వేగాస్‌లో నాట్య ప్రదర్శనలు ఇవ్వడానికిగాను భారత దేశంనుంచి ఈనెల 12వ తేదీకలయలు దేరి వెడుతున్నది. లాస్ వేగాస్‌లో అక్టోబరు 21వ తేదీనుంచి 25వ తేది వరకు జరిగేఅమెరికాదేశపుయాత్రా సహాయక పరిషత్తు సంఘం సమావేశం సందర్భంగా కుమారి కమల నాట్య ప్రదర్శనలు ఇస్తుంది కుమారి కమల కాంగ్ కాక్, టోకియో, కెలిఫోర్నియన్ దేశాలలోనూ, యూరప్‌లోనూ కూడా ప్రదర్శనలు ఇస్తుంది.

మందులు, వైద్యపరికరాల సేకరణ

పరిశీలనకు ప్రత్యేక సంఘ నియామకం

న్యూఢిల్లీ, అక్టో 9

సరైన ప్రమాణాలలో తయారు చేసిన మందులు, వైద్యపరికరాల సేకరణ, వాటిని సేకరించడంలో వివిధ దశలలో జరిగేఆలస్యాన్ని నివారించడానికి తర్యలు సూచించే నిమిత్తము భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నెలకొల్పింది.

భారత ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యం. యస్. చాదా ఆ సంఘానికి అధ్యక్షులు. సభ్యులు: శ్రీ కె. యస్. మధుర్, డైరెక్టరు జనరలు, సప్లయిలు డిస్పోజలు సి.పా, పరిశ్రమశాఖ రచనా సంఘానికి చెందిన డాక్టర్ శేషగిరిరావు, వ్యవస్థీకరణ, విధానాల డైరెక్టరు కార్యాలయానికి చెందిన శ్రీ ఆర్. యస్. వాసుదేవ, శ్రీ యస్. కె. సోర్కర్, మందుల కంట్రోలర్ (కార్యదర్శి). ఈ సంఘం స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలను సిఫార్సు చేయగలదు.

పచ్చాల నడ్కూడలో ఉచితమధ్యాహ్నభోజనపథకము

ప్రసూతి ఉపకేంద్రము

పచ్చాలనడ్కూడ, అక్టో 9

పంచాయతి సమితి బేంగల్‌లో గల పచ్చాలనడ్కూడ గ్రామములోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని శ్రీ కె. వి. నటరాజన్ జిల్లానిజామాబాద్ కలెక్టర్ గారు ప్రారంభోత్సవం జరిపినారు. శ్రీ వి. పోచ్. హన్మంతరెడ్డి జిల్లా పరిషత్తు నిజామాబాద్ అధ్యక్షులుగారు ప్రసూతి ఉపకేంద్రమునకు ప్రారంభోత్సవము జరిపినారు. పథకము శ్రీ కలెక్టర్ గారు అధ్యక్షత వహించిరి.

గ్రామ పంచాయతి అభివృద్ధిగూర్చి శ్రీ నర్సారెడ్డి ఉప సర్‌పంచ్ నివేదిక చదివారు. ప్రాథమిక పాఠశాల విద్యాభివృద్ధి గూర్చి జి. నారాయణ రెడ్డి ప్రధా: ఉ: నివేదిక చదివారు. శ్రీ చౌటిపల్లి హన్మంతరెడ్డి జిల్లాపరిషత్తు అధ్యక్షులుగారు నిర్బంధ విద్య, మధ్యాహ్న భోజన పథకము గూర్చి ఉపన్యసించారు. తర్వాత శ్రీ సుదర్శన్‌రావు పంచాయత్‌సమితి బేంగల్ గారు ఉపన్యసించుతూ కూలిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనమును సరళ నిర్మాణము చేయుటకై సమితి నుండి మంజూరి ఇవ్వగలము అని హామీ ఇచ్చారు.

శ్రీ కలెక్టర్ గారు అధ్యక్షోపన్యాసములో జవాహర్ పెరుగుదల దృష్ట్యా కుటుంబ నియంత్రణముకు పాటుపడుట మొదలు అవసరము. ఉచిత మధ్యాహ్న భోజన పథకము నిర్బంధ విద్యాభివృద్ధికి చాల సహకరించునని అన్నారు. బేంగల్ ప్రాంతము చాల వెనుకబడి ఉండుట వలన రాక పోకల సౌకర్యమునకై సాధ్యమైనంతవరకు ప్రయత్నము చేయగలనని హామీ ఇస్తున్నాను అని ఆయన అన్నారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ టి. బ్రహ్మయ్య (గ్రామ పంచాయత్ సర్‌పంచ్) వందన సమర్పణతో సభ ముగిసినది.

నిజామాదము లో పారిశ్రామిక వ్యాయ స్థానం జడ్జి డాక్టర్ మీర్ నిదాఅత్ అలిఖాన్ 1960-61 సంవత్సరానికి కార్మికులకు బోనసు ఇవ్వాలని తీర్పు చెప్పారు.

కార్మికునికి రు. 6 చొప్పున బోనస్ ఇవ్వకలేదని వీరు నిర్ణయించారు. ఈ బీడీ సంస్థలో 60 మంది కార్మికులు

మిగ్ విమానాల బేరం పట్ల యు ఎస్. హర్షం

ఈవ్యాపారం యు. ఎస్. దృష్టిలో 'ఉభయతారకం'గా ఉన్నదట

వాషింగ్టన్, అక్టోబర్ 9

సోవియటురష్యానుండి భారత దేశం మిగ్ విమానాల కొంటుండడంపై ఒకప్పుడు యు. ఎస్. వర్గాలు అసమ్మతిని ప్రకటించినా ఈ మిగ్ విమానాల బేరం రష్యా చైనాల మధ్య సామరస్యం తగ్గడానికి తోడ్పడినందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

భారతదేశం రష్యానుండి పొందుతున్న సహాయంవల్ల సరిహద్దులలో రక్షణ శక్తి పెరగడంతోపాటు చైనా రష్యా మైత్రి త్వం పలచబడటానికి దోహదమవుతున్నదని యు ఎస్. విదేశాంగ శాఖ భావిస్తున్నది భారత దేశానికి రష్యా మిగ్ విమానాల సరఫరా చేస్తుండటంపై అల్బానియా ఉత్తర కొరియా ఉత్తర వియత్నామ్ దేశాల రేడియోలలోను పత్రికల్లోను సోవియట్ వ్యతిరేక ప్రచారం జరిగింది. ఈమూడు పెంగ్ ప్రభుత్వానికి వత్తసుగా ఉన్న దేశాలు. భారత అభివృద్ధి నిరోధక వర్గాలకు రష్యా విమానాలను అయుధాలను ఇస్తూ కమ్యూనిస్టుమరియు అభివృద్ధిగాముక సోషలిస్టు దేశాలపై కాలుదువ్వడానికి తోడ్పడుతున్నదనితమూడు రాజ్యాలు ప్రచారం చేస్తున్నవి. ఈరాజ్యాలు తేలిక్ సరాన్ని ప్రస్తుత సోవియట్ విధాన విమర్శిస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించిన మూడు ఉర్దూగ్రంథాలు

రాష్ట్రి గవర్నర్‌చే ఆవిష్కరణ

హైదరాబాదు, అక్టోబర్ 9

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీచే ప్రచురించబడ్డ మూడు ఉర్దూ ప్రచురణలను రాష్ట్రి గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ నిన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంలో నిన్న ఉర్దూ హాలులో జరిగిన గ్రంథావిష్కరణ సభకు విద్యాశుంత్రి శ్రీ సి- వి- జి- రాజు అధ్యక్షత వహించారు.

సభా కార్యక్రమము ప్రారంభము కావడానికి ముందు అంజుమన్ ఇ-తరక్కీ-ఇ-ఉర్దూ పంస్థ కార్యదర్శి శ్రీ హబీబుర్ రహమాన్ గవర్నర్‌కు విద్యాశుంత్రికి సభికులకు స్వాగతము చెప్పి సాహిత్య అకాడమీ చేస్తున్న కృషిని ప్రస్తుతించారు. అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అందచేసిన నివేదికలో సంస్థ చరిత్రను. దాని కార్యకలాపాలను సంక్షిప్తముగా వివరించారు.

ఆధునిక భాషలలో ఒకటిగా తీసుకోబడ్డ ఉర్దూభాష అంతర్జాతీయ భాషగా ఉండే అర్హతను పొందిందన్న అభిప్రాయాన్ని రాష్ట్రి గవర్నర్ తమ ప్రసంగములో పేర్కొన్నారు. మూడు దేశాలలో యీభాష ఎంతో అభివృద్ధి చెందిందన్నారాయన.

ఉర్దూ - తెలుగు భాషలలోని గ్రంథాల పరస్పర అనువాదాలు జరిగినందువల్ల రెండు భాషల మధ్య సమన్వయం పన్నిహితత్వము పాదించడానికి వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారాయన.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ యేర్పడి కొద్ది కాలమే అయినా ఈ స్వల్ప వ్యవధిలో యీసంస్థ గణనీయమైన కృషి చేసిందని గవర్నర్ చెప్పారు. దేశములో జరుగుతున్న సాహిత్య కృషిని ఆయన ప్రస్తావించారు.

అనంతరం రాష్ట్రి గవర్నర్ జనరల్ ఎస్. యం. శ్రీనగేశ్ ముగ్గురు గ్రంథ రచయితలను పుష్పమాలాలంకృతులనుచేసి వారికి గ్రంథాలను బహూకరించారు. రచయితల పేర్లు ఇవి: శ్రీమతి జీనత్ సజిదా (ఉస్మానియా మహిళా కళాశాల అధ్యాపకురాలు) శ్రీ నుజేవ్ ఆరిఫ్, శ్రీ గులాం రజానీ.

"నియాసత్" సంపాదకులు శ్రీ అబిద్ అలీఖాన్ వందన సమర్పణతో కార్యక్రమము ముగిసింది.

శ్రీనగర్‌లో దసరా ఉత్సవం

శ్రీనగర్, అక్టోబరు 9

శ్రీనగర్‌లో దసరా వేడుకలు ఉత్సాహంగా జరుపబడినవి. కాశ్మీరు సర్దారె రియాసత్ కరన్ సింగ్‌తోసహా వేలాది ప్రజలు ఈ దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు. హజారీబాగ్‌లో రావణుడు మరియు కుంభకర్ణుని బొమ్మలకు నిప్పంటించబడింది. వివిధ కాణ సంస్థల శాఖల్లారు. తొలుత రామలీలా ఊరేగింపు శ్రీనగర్ వీధులగుండా తీయబడింది. పాయంత్రము సభారె రియాసత్ విందు చేశాడు.

విజయవంతమైన 12 వ వారం!

పూర్తిగా మార్పుచేయబడిన నూతన కథావస్తువు.

అద్భుత ఆకర్షణ: ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అమెరికా పర్యటన రీల్స్ రంగులలో చూపబడుచున్నవి.

ఫిల్మాలయా సమర్పించు: ఎస్. ముఖర్జీస్:

ఏక్ ముసాఫిర్ ఏక్ హసీనా

కా: జాయ్‌ముఖర్జీ, సాధన.
సంగీతం: ఓ. పి. నయ్యర్
దర్శకత్వం: రాజ్ ఖోస్లా.

నౌరంగ్- హైదరాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
మరియు రాజరాజేశ్వరి- వరంగల్
2వ వారం
హ బీ బ్- వాండేడ్
—ప్రసాద్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం
కౌసల్య ప్రొడక్షన్స్ వారి

నువ్వా - నేనా?

(తెలుగు)
కా: కాంతారావు, దేవిక, కన్నాంబ, రాజశ్రీ.

ప్రభాత్ హైదరాబాద్
ఆటలు: 2-45, 6-15, 9-30.
అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9 30.
మరియు
శ్రీరామా- వరంగల్
—పూర్ణ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
అంజలి పిక్చర్స్ సమర్పించు:
స్వర్ణమంజరి
కా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి.
రహత్ మహల్
ముషీరాబాద్
ఆటలు: 6-00, 9-30.
—ఛమ్రియా విడుదల.

14 వ సంయుక్త వారం!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:
కులగోత్రాలు

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు
దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ.
దీపక్ హైదరాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30
రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9.30.
నవయుగ.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 8 మాత్రమే
(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత
(3) సోమెనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00

కీ॥ శే॥ కురుగంటి సీతారామయ్యగారి ప్రచురణలు.

(1) కురుగంటి కథావళి రూ. 1-50
(2) షడ్దర్శనములు రూ. 1-00
(3) కురుగంటి వ్యాస లహరి రూ. 2-50

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం
శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
అమీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్

SUPERIOR QUALITY TEMPERED UMC SPRINGS TESTED GUARANTEED ALLOY STEEL

ఏ రోడ్డుకైన - ఏ లోడ్‌కైన
సంప్రదించండి:
యూనియన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
మాన్యుఫ్యాక్చరర్స్ & ఎక్స్‌పోర్టర్స్
ఫోన్: 71671 | 332- ఎ. వితల్ భాయ్‌పటేల్ రోడ్, బొంబాయి-4. | గ్రామ్స్: పట్సెన్‌పుల్.

శ్రావ్యమైన పాటలు: సొంపైన నృత్యములు గల చిత్రం
శ్రీకృష్ణసాయి ఫిలింస్ వారి:
మాయా మోహిని

కా: రాజశ్రీ, హారిజి, లీలావతి, జయశ్రీ, ఉదయకుమార్.
దర్శకత్వం: హనుమూరుకృష్ణమూర్తి
సంగీతం: రాజన్ అండ్ నాగేంద్ర
అశోక్ హైదరాబాద్ ఆటలు: 2-45, 6-15, 9-30 గం.
మరియు
మనోహర్ సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.
మోహన్- నిజామాబాద్
—పూర్ణ పిక్చర్స్ విడుదల.

రాజధానిలో వైస్ ఛాన్సెలర్ల సమావేశం

ఉన్నత విద్యా సమస్యలపై చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 9

దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సెలర్లు రాజధానిలో అక్టోబరు 11 నుంచి మూడు రోజుపాటు సమావేశమై ఉన్నత విద్యాభివృద్ధికి అవలంబించవలసిన సాధన విధానాలను గురించి చర్చలు జరుపుతారు. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి సమావేశాన్ని ప్రారంభిస్తారు.

యూనివర్సిటీలలో సీట్ల కోసము జరుగుతున్న గిరాకీ, విద్యార్థులకు ప్రవేశమిచ్చే విషయములో అస్పష్టంగా నే విధానాలను క్రమబద్ధం చేయడం, కాలేజి విద్యను మెరుగుపరచడము, ప్రాథమ్యక్రమాన్ని పరిశీలించడం, విశ్వవిద్యాలయాలలో మూడేళ్ళ డిగ్రీ తరగతి పథకము పురోగతి మొదలయిన ముఖ్య విషయాలు యీ సమావేశములో చర్చకు వస్తాయి.

హిందీ మినహా తక్కిన ప్రాంతీయ భాషలలోకి పాంథిక శాస్త్రాలు ఇతర కళలకు సంబంధించిన ప్రామాణిక గ్రంథాలను అనువాదం చేసే విషయం, చదువులో ఇంగ్లీషుకి, హిందీకి వుండవలసిన స్థానం, బోధనా భాష విషయమై జాతీయ సమైక్యతా మండలి చేసిన సిఫార్సులను గురించికూడా సమావేశంలో పరిశీలించడం జరుగుతుంది.

విశ్వవిద్యాలయాలు, జాతీయ లేబొరేటరీలు, కళలు, శాస్త్రం, సాంకేతిక శాస్త్రాలలో పరిశోధనలు పెంచే యితర సంస్థల మధ్య సమన్వయం సాధించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి కూడా సమావేశములో చర్చించడం జరుగుతుంది. నిధులు, వినియోగం జాతీయ లేబొరేటరీలలోను, ఇతర సంస్థలలోనూ అవలంబించే ప్రత్యేక సౌకర్యాలను శిక్షణ, పరిశో

ఆహార వ్యవసాయసంస్థ, ప్రపంచారోగ్యసంస్థ, యునిసెఫ్‌ల సంయుక్తాధ్వర్యాన ఆసియా దక్షిణ, తూర్పు దేశాల పౌష్టికాహార గోష్ఠిలో రాష్ట్రపతి గవర్నర్ శ్రీ నగేశ్ ప్రారంభోపన్యాసమిస్తున్న దృశ్యం.

బలవర్ధకాహార పరిశోధనల పట్ల ఇతోధికమైన శ్రద్ధ

(2 వ పేజీ తరువాయి)

భారతదేశంవంటి పూర్తిగా అభివృద్ధిచెందని దేశాలలో బలవర్ధకమైన ఆహారంలోపం లుండటం, తగు ఆహారం లభించకపోవడంవంటి సమస్యల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించవలసి ఉంటుంది. ఆహార ధాన్యాలవిషయంలో దేశాన్ని స్వయంసమృద్ధం చేయడానికి ప్రభుత్వము పాయశక్తులా కృషి చేస్తున్నది. అయినా సామాన్యవ్యక్తి తీసుకునే ఆహార పరిమాణం తగినంతగా లేనివిషయం నిజమే. అందుచేత భారత ప్రభుత్వం పెద్ద అంతర్జాతీయసంస్థల సహకారంతో విస్తృతీకరించిన బలవర్ధకాహార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని దేశంలో మొట్టమొదట ప్రారంభించిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని మీకు తెలియజేయడానికి నేను ఆనందిస్తున్నాను. మన ఆహార అలవాట్ల వల్ల ఏర్పడ్డ లోటుపాట్లను తీర్చడానికి పాలు, చేపలు, గుడ్లు, వండ్ల వంటి రక్షకాహారాలను ఇతోధికంగా లభించజేయడమే యీ కార్యక్రమ లక్ష్యం. మన పశుసంపద మన మహాభాగ్యాలలో ఒకటి. సుదీర్ఘమైన మనసముద్రతీరాలు మనకు చేపలూ ఇతరవిధములైన సముద్రతీర ఆహారాలను చాలాపు చాలినంతగా లభించజేయగలుగుతాయి. మనకోళ్ళపెంపకాన్ని అభివృద్ధి పరచవచ్చు, వాటిని ఇంకా విస్తరింపజేయవచ్చు. మనవ్యవసాయరంగంనుండి వివిధ ప్రయోజనాలు సాధిస్తున్నారు, ముఖ్యంగా మన పట్టణ పరిసర ప్రాంతాలలో పండ్లు కూరగాయలను ఇతోధికంగా పండిస్తున్నారు.

దేశవైశాల్యాందృష్ట్యానూ, విపరీతముగా పెరుగుతున్న జనాభా, భూమిపైన పడుతున్న పత్తిడి దృష్ట్యానూ, ఆహార ఆరోగ్య రంగాలలో విశేషముగా కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతున్నది. మన జనాభాలో చాలామందికి పుష్టికరమైన ఆహారం తగురీతిగా లభించడంలేదు. పేదరికం ఇందుకు కొంతవరకుకారణం. ఆరోగ్యకరమైన విషయాలను గూర్చి తగు విద్యాప్రచారం లేకపోవడం కూడా ఇందుకు మరొక కారణం. ఆహారం సరిగా లేకపోవడంవల్ల కలిగే జబ్బు లనుగూర్చి ప్రత్యేకశ్రద్ధ వహించాలి. గర్భిణీస్త్రీలు, బాలింతలు, పెరుగుతున్న ఆహార విషయమైకూడా శ్రద్ధ వహించాలి.

డా॥ సుశీలానయ్యర్ ప్రసంగం

కేంద్ర వైద్యమంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ ప్రారంభోత్సవంలో ఉపన్యసిస్తూ 11 ఆగ్నేయాశియా దేశాలు యీ గోష్ఠిలో పాల్గొనటవల్ల ఆదేశ ప్రభుత్వాలు పౌష్టికాహార సమస్యపట్ల శ్రద్ధకలిగియున్నట్లు, అట్టి సమస్య పరిష్కారానికవి కృతనిశ్చయంఅయినట్లు ఋజువగుచున్నదని తెలిపింది.

ఆగ్నేయాశియా వివిధ ప్రాంతాలలో జరిపిన విస్తృత పరిశోధనలవల్ల గర్భిణీస్త్రీలకు, పిల్లలకు ముఖ్యముగా పేదవర్గాలకుచెందిన వారికి తగు ఆహారము లభ్యమగుటలేదని తేలింది. పెరుగుచున్న జనాభా, అధిక ధరలు, ప్రజల తక్కువ కొనుగోలు శక్తి, పౌష్టికాహారపదార్థాలకొరత సక్రమ ఆహారము లభించకుండుటకు ముఖ్య కారణమని, అందువల్ల ఆరోగ్యస్థాయి దిగజారిపోవుచున్నదని డా॥ నయ్యర్ చెప్పింది.

పై ప్రాంతాలలోనివారు చాలా వరకు వ్యవసాయదారులే కనుక వారు పండించేదే వారు తింటుంటారు. తమ పిల్లలకు యెట్టి ఆహార పదార్థాలు ముఖ్యమో గృహిణులకు బోధించినచో పాలుతమ భర్తలను అట్టి వంటలను వండించుటకు పత్తిడిచేస్తారు అని ఆమె చెప్పింది. భారతదేశంలో ప్రోటీనులు అధికంగా యుండేవి పప్పు ధాన్యాలని ఆమె యీ సందర్భములో చెప్పింది.

భారతదేశములో మాతా శిశు సంక్షేమ కేంద్రాలద్వారా తల్లులకు పౌష్టికాహార పదార్థాలను గూర్చి బోధించాలని డా॥ నయ్యర్ సూచించింది.

విస్తృత పౌష్టికాహార పథకంక్రింద అంతర్జాతీయ సహకారంతో భారతదేశంలో యిదివరకే ఒక శిక్షణ కార్యక్రమం మారంభించబడింది. ప్రస్తుతము జరుగుచున్న గోష్ఠి లో తగు సూచనలు చేయాలని ఆమె కోరింది.

శ్రీ బి. యస్. మూర్తి ఉపన్యాసం

కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయత్‌రాజ్ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ నేడు మానవుడు చంద్రమండల ప్రయాణానికి యత్నిస్తున్నా కొన్ని ప్రాంతాల్లో జనులు ఆహారంలేక అలమటించుచుండటం విచిత్రంగా యుందన్నారు. శాస్త్రాభివృద్ధితోపాటు ఆహార సమస్యలను పరిష్కరించుటకు గూడ యత్నం జరుగాలని ఆయన కోరాడు.

భారతదేశములో వ్యక్తిగత సరాసరి ఆదాయం సంవత్సరానికి రు. 293 ఇది అన్ని దేశాలకన్నా తక్కువ. కాని చాలామంది యీమొత్తంలో మూడవ భాగంగూడ ఆర్జించని వారున్నారు. యెంపరికో దినానికి రెండు పూటలు భుక్తిలేనపుడు పౌష్టికాహార సమస్య ప్రాధాన్యమేలేదని ఆయన అన్నారు.

ఒక కుటుంబంలో ఆకలుతులయిన వారిని శక్తియుతులెలా పోషిస్తారో అదేరీతి ప్రపంచంలోని సంపన్న దేశాలు పేదదేశాలకు సహాయపడాలని శ్రీ శ్రీ బి. యస్. మూర్తి కోరారు.

1952లో ప్రారంభించిన సమాజాభివృద్ధి పథకం దేశమంతటాకొన్ని మాసాలలో అమల్లోకివస్తుందని, గ్రామీణప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన ఈపథకం క్రింద ఆహారోత్పత్తికి ప్రస్తుతం అధిక శ్రద్ధచూపబడుచున్నదని, ముందు ముందు పౌష్టికాహారోత్పత్తి విషయంలో సంపూర్ణ సహకారం లభిస్తుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ తదితరులు ప్రసంగిస్తూ పౌష్టికాహారాభివృద్ధిని గూర్చి నొక్కివక్కాణించారు.

ప్రాంతీయ డైరెక్టర్ డా॥ సి మణి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ జార్జ్ తెలంగాణ పర్యటన కార్యక్రమం అక్టోబరు 18వ తేదీ 16వ మార్పుతేదీ వరకు. అక్టోబర్ 19, 25, 26, 27 తేదీలలో తెలంగాణ ప్రాంత కార్యక్రమాన్ని ఆతడు పూర్తి చేస్తాడు.

ఇప్పుడే వెలువడింది!!

చక్రభ్రమణం

ఒకవాడు ఒకానొక పత్రికలో ధారావాహినిగా వెలువడి ఆంధ్రదేశపు పాఠకులకాన్ని ఉర్రూతలూగించిన మహోజ్జ్వల సాంఘిక నవల, రచన శ్రీమతి వీరవనేని సరోజినీదేవి 400 పేజీలు; అయిదు రూపాయలు కావలసిన వారు రూ. 5/- లు మనియార్డరు చేస్తే, పోస్టు ఖర్చులు భరించి పుస్తకం పంపుతాం.

వివరాలకు:

డి. బి. డి. పోస్టుబాక్సు నెం. 876

విజయవాడ-2.

ప్రకటన

వాక్లయింట్ లెజుగం ఈశ్వరయ్యగారి భార్య ప్రమీలాబాయిగారు, హైదర్‌గూడ నివాసులైన శ్రీ క్యాప్టన్ వయ్యద్ అహమ్మద్ అలీ సాహెబ్ అబ్బుతాలిగారి భార్య మహమ్మదీబేగంపేర ఇసామియాబజారులో ఇంటి నెం. 4-7-750 మంది 758 వరకుగల వాటిని లక్కీ ప్రాపర్టీ పబ్లిక్ అండ్ గవర్నమెంట్ అక్షనీర్సు ద్వారా కొనుటకు నిశ్చయించుకొని ఆయనకు పైకం చెల్లించనైనది.

కావున పైన పేర్కొనబడిన యిండ్లకు ఎవరికయిన ఏ విధమైన హక్కు, అడేవణలు వున్న యెడల అట్టివారు ప్రకటన తేదీనుండి వారం రోజులలోపు దిగువ అడ్రసు వారితో సంప్రదించగలరు. గడువు పూర్తయిన వెంటనే పూర్తి పైకం చెల్లించి రిజిస్టరీ దస్తావేజు పూర్తి చేయించుకొనుడును. తరువాత ఎట్టి అడేవణలు చెల్లవేరవు.

ఇట్లు

అమృత్‌లాల్ దేశాయ్

హైకోర్టు వకీల్.

శివబాత్ మిశాయిఘర్ వద్ద,

ఇసామియాబజార్

హైదరాబాద్ (ఆం-ప్ర)

సహకార సంఘాలకు ప్రోత్సాహం

గడచిన పది సంవత్సరాలలో చేనేత సహకార సంఘాలు చెప్పుకోదగినంతగా వృద్ధి చెందాయి. చేనేత పరిశ్రమ అవసరాలకు సహకార విధానము ఎంతో తగిపున్నదని అఖిల భారత చేనేత సంస్థ ముందుగా గుర్తించి, చేనేత పనివారల సహకార సంఘాలను, ఉన్నతస్థాయిలో సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కెన్ వండ్‌నుంచి ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ సంఘాలు పనిచేయడానికి మూలధనముగా కెన్ వండునుంచి ఇచ్చిన సొమ్ము ఇంతవరకూ 8.28 కోట్ల రూపాయలు.

కొనబడిన ముడి సరుకును కొనుక్కోడానికీ, తాము తయారుచేసిన వస్త్రాలను విక్రయించడానికీ ఈ సహకార సంఘాలకు తగిన సదుపాయాలు కల్పించబడుతూన్నాయి.



1952 లోని 7,00,000 మగ్గాలకు బదులుగా ఈనాడు సహకార రంగములో 13,44,000 కంటె ఎక్కువ మగ్గాలు వున్నాయి.

అఖిల భారత

చేనేత సంస్థ

భారత దేశపు బృహత్తర కుటీర పరిశ్రమకు చేయూతగా తోడ్పడుతూంది

DA 62/373



మహాత్ముని లోకోత్తర సందేశం

శ్రీ టి. సూర్యనారాయణరావు

సామాన్యమానవుడుగాపుట్టి, అన్నిరకములైన కష్టములకులోనై క్రమేపి వాటికి అతీతుడై మనభారతదేశాన్ని పునీతంచేసి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ మహాత్ముడై విశ్వవిధిన ధ్రువతారవలె నిల్చాడు. భారతస్వాతంత్ర్యానికి ఆత్మసాక్షీభూతుడై ప్రపంచానికి ఆదర్శ పురుషుడైనాడు. అజ్ఞాతపదార్థం ఆయన జన్మదినం ఏటేటా జరుపుకుంటున్నాం అక్టోబరు రెండవ తేదీన. ఆ రోజున ఆయనకు ప్రతికర మైన ఉద్యమాలను, ఉత్సవాలను నిర్వహిస్తాం. మద్యపాననిషేధం, కమ్యూనిటీ డెవలప్‌మెంటు పుద్యమం, ఖాదీప్రచారం, పంచాయతీరాజ్యం మొదలైనవిఆయా సంవత్సరాలలో ఆ రోజుజరాంభోత్సవం జరుపుకున్నాయి. ఈ సంవత్సరం జాతీయ ఐక్యతా పుద్యమానికి నాంది పత్రిస్తానని చేయబడింది. అంతేకాదు. గాంధేయ సిద్ధాంతాలు, గాంధీజీవితం. గాంధీజీరచించినపుస్తకాలు, గాంధి పేరిట జరుగుతున్న సంఘటనలు-అన్నీ తీవ్ర పరిశోధనకు గురియయినాయి. మన దేశంలోను, ఇతర దేశాలలోను గాంధేయ సిద్ధాంత పరిశీలనకూ, పఠనకూ సంస్థలేర్పడ్డాయి. ఒక విధంగాచూస్తే మహాసముద్రంలాగ, హిమాలయ పర్వత శిఖరాల్లాగ, కాశ్మీరనందనవాల్లాగ తనని తీరేదాకా ఎవరైనా ఎంతైనా పరిశోధించవచ్చు గాంధి చరిత్రను.

పత్రికాధిపంగా గాంధీలో కన్పించేది, కష్టజీవుల కడగండ్లకు ఆత్మస్పందిన. ఇతరుల బాధలను అర్థంచేసుకోడం. "పరకాయప్రవేశం" చేసిఆబాధలాలూకు నికృష్టమునుఅనుభవించడం ఆయనకు అలవాటైన విషయం. ఈ విషయంలో ఆత్మసంధుత్వమును నిరూపించి అందరి బాధలను తన బాధలుగాను తన్నివారణ తన బాధ్యతగాను తీసుకున్నాడు గాంధి. దక్షిణాఫ్రికాలో భారత ప్రజల విషయంలో నేమి, భారతదేశంలో చంపరాన్ రైతుల విషయములో నేమి అహమ్మదాబాదు కార్మికుల సంగతిలోనేమి హరిజనులపట్లనేమి, ఆయన పద్ధతి ఇదే.

రెండవ గాంధేయ సూత్రం, సేవాతత్పరత. పీడితప్రజల సేవలో తన జన్మ సార్థకం చేసుకున్నాడాయన పత్రికల ఇళ్ళు, వాకిళ్ళు తుడుస్తానన్నాడు, వాళ్ళకు మందులిస్తానన్నాడు క్రాగుడాపుమన్నాడు. వారివలె దుస్తులు వేసుకున్నాడు. తిండి, గుడ్డల ఉత్పత్తిలో వారికి మేలురీతులు చేర్చాడు. వారికి నీతి, న్యాయము, ఐక్యభావము, దైనందిన జీవితంలో క్రమశిక్షణము జీవితమంతా బోధించాడు.

మూడవసూత్రం: శత్రుమిత్రులనారంగంలో నూతన పద్ధతులు, దక్షిణాఫ్రికాలోని తెల్లజాతుల దమననీతిని ఎదుర్కొన్నాడు గాంధి. చదువు, ఆరోగ్యం, పారిశుధ్యం, సాంఘికజీవనం, రాజనీతి-ఇవ్వేమి తెలియని వేలాది ప్రజలచేత "స్మట్స్" వర్గీకుల్వానిని ధిక్కరింపజేశాడు. "సత్యాగ్రహం" అనే మహామంత్రి బోధన చేశాడు. "శత్రునీతిని నిర్మూలించాలి, శత్రువును ప్రేమించాలి" అనేది ఆయన సిద్ధాంతం. ఇది సామాన్యులకు అర్థం కానిది, ఆచరణయోగ్యం కానిది, వారిదృష్ట్యా నిరుపయోగమైనది కూడా. కాని గాంధి చాదావు ఇరవై ఏండ్లు పోరాడి స్మట్స్‌ను ధిక్కరించి, వేధించాడు. కాని స్మట్స్ అంటే ప్రేమాభిమానాలు చూపాడు! ఒక సందర్భంలో తనచేతుల తోటి చెప్పులు కుట్టి ఆయనకు (స్మట్స్) బహూకరించాడు! ఇండియాకు వచ్చాక ఈ తత్త్వమును చాల విస్తృత పర్చాడు. ఈ ఆయుధాన్ని మనిషితం చేశాడు బ్రహ్మాండమైన బ్రిటిషు రాజ్యాన్ని, రాజరికాన్ని ఎదుర్కొన్నాడు. ఇంగ్లీషు వారి సైన్యాన్ని, తుపాకులను, రాజనీతి తతురతను వారి సకల సంపాదనా సొధాన్ని అన్నింటిని గాంధీ బోధించాడు. మరి పుపయోగించిన ఆయుధాలు? ఉప్పు, చర్కా, రాంధుస్ ఇవే గాంధేయ ఆయుధత్రయం.

భారత స్వాతంత్ర్యోద్యమములో గాంధి చేపట్టిన ప్రత్యేక మార్గాలు చాల వున్నాయి. అందు పేర్కొన వలసినవి: 1) హరిజనోద్ధరణ. 2) హిందు ముస్లిం ఐక్యత. 3) గ్రామీణ-తైళ్ళ పాలు గావడం, 4) ఖాదీమొదలైన గ్రామీణ నిర్మాణ కార్యక్రమం, 5) సమష్టి, వ్యష్టి సత్యాగ్రహోద్యమం. ఏదేశంలోను, ప్రపంచచరిత్రలో ఏ ఘట్టంలోను ఇంత విస్తారమైన రంగంలో ఇన్ని కోట్ల మంది జనముచేత ఇన్ని పనులు చేయించలేదు ఏక్రవర్తా, ఏ యుగ పురుషుడూనూ.

మరొక గాంధేయ మూల సూత్రం చాల వ్యక్తిగత ప్రాయమయినది. స్వధర్మ నిర్వహణ, దైవ చింతన, స్థిత ప్రజ్ఞత్వము భగవద్గీతను మరిమరీచదివి తన నిత్య జీవితంలో గీతోపదేశాలను ఆచరించాడు గాంధి. అనాసక్తి, దేహగతమైన కోర్కెలను త్యజించడము ధర్మాన్ని ధైర్యంతో సాధించడం, భగవద్దర్శన - వీటిని తన జీవితములో సార్థక పర్చుకున్నాడు. అశేషప్రజానీకానికి దైవస్వరూపమైనాడుగాంధి గీతలో ఒకచోట "యోమాం పశ్యతి సర్వత్ర, సర్వంచ మయిపశ్యతి; తస్యాహంన ప్రణశ్యామి, సచమే న ప్రణశ్యతి; అని అంటాడు. భగవాన్. అలాగే గాంధీ భారత ప్రజాప్రవాహినిలోను, భారత ప్రజా వాహిని గాంధీలోను ప్రతిబింబిస్తారు. ఆ స్థాయిలో దివ్యత్వం, ఏకత్వం పొందాడు మహాత్ముడు.

అంతర్జాతీయములో యెక్కువ శ్రద్ధ చూపే అవకాశము లేకపోయింది గాంధీకి. అయినా సర్వమానవుల ఐక్యతను కోరాడు. ఐరోపాలో హిట్లరు లేచి భయభీకరత్వాలను రేకెత్తించినప్పుడు వాట్నిగురించి తీవ్రంగా విమర్శించాడు. ఐక్యరాజ్యసమితిని ఆశీర్వదించాడు. అయినా ఆయన సందేశం ఆనాటి భారతావని నంటిపెట్టుకుని వుంది. ఆ మార్గాన్నే విశ్వజనీనతను సంపాదించుకున్నది.

అయితే గాంధి చెప్పినవన్నీ నేడు నవభారత దేశంలో ఆచరింతగలమా, ఆచరించవలెనా? అన్నదిముఖ్యప్రశ్న

గాంధీభారతం వేరు, నెహ్రూభారతం వేరు, పరిణామశీల బద్ధంగా సోషలిజంవైపుకదుల్తూంది, ఈరోజుమన దేశం మన పశ్చాంప్రదాయాన్ని పోగొట్టుకోకుండా, యితర దేశములవలె పారిశ్రామిక వాతావరణంలోకి వెడుతూంది. ప్రపంచ రాజకీయాలలో నిష్కర్షయిన విశ్వశాంతి పంథా చేపట్టింది. యిటువంటి పరిస్థితులలో గాంధేయ సూత్రములన్నీ ఆచరించవలసిన అవసరంలేదు. పైగా ఆ సందర్భాలు నేడులేవు. అందుచేతనే చర్చా వెనకబడింది. పలువిధములయిన పరిశ్రమలు సర్వత్రా మొలకెత్తుతున్నాయి. నేటి ప్రజాళికలు, సోషలిజం గాంధేయసంస్థాకు దూరాలు. 1 గాంధీ పైన్యాన్ని ఒప్పుకోలేదు. ఆయనవుంటే గోవా ఏ విధంగా మనలో కలిసేదో ఊహించలేము. పాకిస్తాన్, చైనా ఘట్టాలెల్లా నడిచేవో గూడా చెప్పలేము. గాంధీ ఇంగ్లీషు వైదొలగి, దానిస్థానే హిందూస్తానీ దేశభాషగా వెంటనే కావాలనుకున్నాడు. ఈ సంగతులన్నీ ఈనేళ మారిపోయినవి. ప్రతిసమస్యకు "గాంధీ ఏమన్నాడు?" అని ప్రశ్నించుకోడం, తదనుగుణముగా ప్రవర్తింతుమనడం మనకు తగనివని.

కాగా, కొన్ని గాంధేయ సిద్ధాంతాలు సార్వకాలికమైనవి, సార్వజనీనమయినవి; సర్వోత్కృష్టమయినవి- సేవా పరాయణత్వము, గ్రామీణ భారతంపట్ల ప్రేమ, సర్వోదయము. నిర్మలజీవితము, సత్యం, అహింస, రామదర్శనము- ఈ మార్గాలు నిత్య కల్యాణవిధులు. మనదేశమే గాదు. ఎన్నో యితరదేశాల్లో ఎందరో ప్రజానాయకులు గాంధి మార్గమును నమ్మి తరించారు. ప్రపంచ చరిత్రలో భారతాలయంలో గాంధీజీ పవిత్రోరణమై వెలగొందుగాక.

హైదరాబాద్ పిలుపు

శనివారం పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, ఆజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సివిస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 11 తేదీ.

ఉ॥ 10 నుండి సా॥ 6-00 వరకు.

శాహ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 8840)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు దీరువిమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

నేడే

తప్పక చూడండి!

ఐనంత్ హైద్రాబాద్ 2-30, 6-00, 9-30

ప్యారడైజ్ సికింద్రాబాద్ 6-00, 9-30.

—ఈస్టిండియా విడుదల.

నేడు, రేపు

సా॥ 3-30 గం॥

ప్రత్యేక మ్యాట్నీలు

ముగ్గురు వీరులు

(తెలుగు)

మనోహర్

సికింద్రాబాద్

12-10-1962 శుక్రవారము 12-30 కు

గొప్ప విడుదల

అలంకార్ చిత్రావారి:

బాత్ ఏక్ రాత్ కి

తా॥ దేవానంద్, వహీదారెహెమాన్, జానీవాకర్.

దర్శకత్వం: శంకర్ ముఖర్జి

సంగీతం: యస్. డి. బర్మన్

ప్యాలెస్ హైద్రాబాద్

అజంతా సికింద్రాబాద్

రెండు థియేటర్లలో అక్టోబర్ 12, 13, 14 తేదీలు

ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥

—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ విడుదల.

నేడే సా॥ 6-00 గం. గొప్ప విడుదల

రాజ్యం పిక్చర్స్:

హరిశ్చంద్ర తెలుగు

తా: ఎస్. వి. రంగారావు, రేలంగి, సుమ్మతి, నూరిబాబు, లక్ష్మీరాజ్యం, సూర్యకాంతం.

దర్శకత్వం: జంపన.

కమల్ హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30.

గొప్ప ఆకర్షణ:

"భద్రాచల సీతారామ కళ్యాణం"

—టి. వి. పిక్చర్స్ విడుదల.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

Edited printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda Publication Ltd. at Golkonda Printing Press (A. P.)